# విశాల భారతి

తెలుగు దినపత్రిక

27-12-2025

www.vishalabharati.com
epaper.vishalabharati.com

శనివారం, హైదరాబాద్ సంపుటి:3 సంచిక: 357


## ఢిల్లీకి సీఎం

- కాంగ్రెస్ ఓబీసీ జాతీయ సలహా మండలి భేటీ హైదరాబాద్‌లో జరగనుంది
- ఈ భేటీ జనవరి మూడవ వారంలో నిర్వహించనున్నారు
- లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ హాజరుకానున్నట్లు వెల్లడించాయి
- ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి పయనమయ్యారు
- ఓబీసీ జాతీయ సలహా మండలి ప్రత్యేకంగా భేటీ కానుంది
- సామాజిక న్యాయం అంశంపై స్పష్టమైన దిశానిర్దేశం చేయనున్నారు



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

కాంగ్రెస్ ఓబీసీ జాతీయ సలహా మండలి భేటీ జనవరి మూడవ వారంలో హైదరాబాద్ వేదికగా జరగనుంది. ఈ భేటీకి లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ హాజరుకానున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఓబీసీ వర్గాలకు సంబంధించిన విధానాలు, రాజకీయ వ్యూహాలు, రానున్న ఎన్నికల నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యలపై

మిగతా 3లో..

# 'సంక్షేమం'లో సర్కారోళ్లు!

### ప్రభుత్వ ఉద్యోగులు సంక్షేమ పథకాలను స్వాహా చేస్తున్నారు



- రూ.15వేల కోట్లు ప్రభుత్వం నష్టపోయినట్లు స్పష్టమైంది
- ఈ మేరకు పంచాయతీ ప్రభుత్వం దృష్టివచ్చినట్టు సమాచారం
- పేద ప్రజలకు అందాల్సిన డబ్బులను నిర్లజ్జగా కాజేశారు
- ఏకంగా 37వేల మంది ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నట్లు తేలింది
- ఇది చేయూత, ఇందిరమ్మ ఇళ్లు, ఉపాధి హామీ తదితర పథకాల సొమ్ము
- ఈ వ్యవహారం ఉద్యోగుల వేతనాలకు ఆధార్ అనుసంధానంతో బట్టబయలైంది

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

సంక్షేమ పథకాలు దారిద్ర్యరేఖకు రేఖకు దిగువన ఉన్న పేద ప్రజల ఉన్నతికోసం, వారికి ఆసరా కోసం అమలు చేస్తున్న పథకాలు ఉద్యోగాల్లో ఆమ్యామ్యాలకు అలవాటు పడిన కొందరు ప్రభుత్వ ఉద్యోగులు సైతం పందికొక్కుల్లా వీటిని సైతం స్వాహా చేస్తున్నారని ప్రభుత్వం దృష్టివచ్చినట్టు సమాచారం. పేద ప్రజలకు అందాల్సిన డబ్బులను జంకు గొంకు లేకుండా నిర్లజ్జగా తీసుకుంటున్నారని తెలిసింది. చేయూత, ఇందిరమ్మ ఇళ్లు, ఉపాధి హామీ తదితర పథకాల లబ్ధిదారుల్లో ఒకరు కాదు వంద కాదు.. ఏకంగా 37వేల మంది వరకు ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నట్లు తేలింది. ప్రభుత్వం గత నాలుగు నెలలుగా సర్కార్ ఉద్యోగులు, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల వేతనాలకు ఆధార్ అనుసంధానం చేసేంది. ఈ అనుసంధానంతో ప్రభుత్వ ఉద్యోగుల బండారం బట్టబయలైందని సెక్రటేరియట్ వర్గాలు చెబుతున్నాయి. ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు, గౌరవ వేతనం పొందేవారి లెక్కలు తేల్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. వీరి సంఖ్య తేల్చేందుకు ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి నేతృత్వంలో కమిటీని గత జూలై నెలలో నియమించారు. ఈ కమిటీలో సాధారణ పరిపాలనా విభాగం (జీఏడీ) కార్యదర్శి, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి, మాజీ ఐఏఎస్ ఎన్ శివ శంకర్ సభ్యులుగా ఉన్నారు. అన్ని ప్రభుత్వ విభాగాలు, కార్పొరేషన్లు, ప్రభుత్వ రంగ సంస్థలు, స్థానిక సంస్థలు, విశ్వ విద్యాలయాలలో సిబ్బంది హోదాను పరిశీలించేందుకు ఈ కమిటీని నియమించారు. ప్రభుత్వం అనుమతించిన అన్ని రకాల తాత్కాలిక సేవలకు సంబంధించి, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్,

మిగతా 2లో..

## బీజేపీలోకి రాజాసింగ్

- ఎమ్మెల్యే రాజాసింగ్ బీజేపీకి రాజీనామా చేసిన విషయం తెలిసిందే
- ఆయన ఏ పార్టీలో చేరకుండా స్వతంత్రంగానే వ్యవహరిస్తున్నారు
- హిందుత్వ ఎజెండాతో ఆయన చేసే వ్యాఖ్యలు మారుమోగుతుంటాయి
- టెర్రరిస్టుల నుండి కూడా ఆయనకు పలుమార్లు బెదిరింపులు వచ్చాయి
- ప్రస్తుతం ఆయన తిరిగి కమలం గూటికి తిరిగి చేరేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది
- బీజేపీలో చేరేందుకు ముహూర్తం ఫిక్స్ అయినట్లు ప్రచారం సాగుతోంది



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

బీజేపీకి రాజీనామా చేసిన గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ తెలంగాణ రాజకీయాల్లో ఓ సంచలనం. హిందుత్వ ఎజెండాతో ఆయన చేసే వ్యాఖ్యలు జాతీయ మీడియాలోనూ మారుమోగుతుంటాయి. ఇక అంతర్జాతీయ టెర్రరిస్టుల నుండి కూడా ఆయనకు పలుమార్లు బెదిరింపులు వచ్చాయి. అయితే పార్టీ పెద్దల మీద సంచలన ఆరోపణలు చేసి పార్టీకి దూరమైన రాజాసింగ్ తిరిగి సొంత గూటికి చేరేందుకు ప్రయత్నిస్తున్నారనే వార్తలు వినవస్తున్నాయి. కట్టర్ హిందూత్వ వాదిగా పేరున్న రాజాసింగ్ గత కొంతకాలం క్రితం బీజేపీకి రాజీనామా చేశారు. దాన్ని పార్టీ ఆమోదించింది కూడా. ఆనాటి నుంచి ఆయన ఏ పార్టీలో చేరకుండా స్వతంత్రంగానే వ్యవహరిస్తున్నారు. అయితే ప్రస్తుతం ఆయన తిరిగి కమలం గూటికి తిరిగి చేరేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించి ఇప్పటికే అగ్రనాయకులతో చర్చలు సఫలం అయినట్లు తెలుస్తోంది. దీంతో ఆయన బీజేపీలో చేరేందుకు ముహూర్తం ఫిక్స్ అయినట్లు ప్రచారం సాగుతోంది. వచ్చే నెలలో కాషాయ కండువా కప్పుకునే ఛాన్స్ ఉందని రాజసింగ్ సన్నిహితులు చెబుతున్నారు. రీజాయినింగ్ పై ఇప్పటికే జాతీయ నాయకులతో రాజసింగ్ మాట్లాడినట్టు సమాచారం.కొద్ది రోజుల క్రితం ఢిల్లీ వెళ్లొచ్చిన రాజాసింగ్ తన టూర్‌లో హస్తిన పెద్దలతో లెక్క పక్కా చేసుకొని వచ్చాడని ఎమ్మెల్యే అనుచరులు చెబుతున్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవికి ఎన్నిక జరిగినప్పుడు తాను పోటీ

మిగతా 2లో..

## 'మా అయ్య తెలంగాణ తెచ్చిన మొనగాడు'

- సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ మరోసారి నిప్పులు చెరిగారు
- శుక్రవారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు
- అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ హామీలను ఎగవేసిందని మండిపడ్డారు
- కోటి మంది మహిళలను కోటీశ్వరులు ఎలా చేస్తారని ప్రశ్నించారు
- సీఎం పేరు ఎగవేతల రేవంత్ రెడ్డి అంటూ ఎద్దేవా చేశారు
- వచ్చే ఎన్నికల్లో రేవంత్‌రెడ్డి ఎమ్మెల్యేగా కూడా గెలవలేడని అన్నారు

02





## రైతు భరోసా రద్దు?

- ప్రభుత్వం రైతుల కోసం రైతు భరోసా పథకం అమలు చేస్తోంది
- ఈ పథకం త్వరలో నిలిపేయబోతున్నట్లు ప్రచారం జరుగుతోంది
- దీంతో రేవంత్ సర్కార్ శుక్రవారం నాడు దీనిపై స్పందించింది
- రైతు భరోసా ఆగిపోవడం లేదని ఫ్యాక్ట్ చెక్ ద్వారా క్లారిటీ ఇచ్చింది
- పథకం ఆగిపోతున్నట్లు వస్తున్న వార్తలు అబద్ధమని వెల్లడించింది
- రూ.8,500-రూ.9000 కోట్లు పంపిణీ చేశామని ప్రభుత్వం తెలిపింది

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** తెలంగాణలో రైతులకు ఇన్ పుట్ సబ్సిడీ కోసం అమలు చేస్తున్న రైతు భరోసా పథకాన్ని త్వరలో ప్రభుత్వం నిలిపేయబోతున్నట్లు తాజాగా ప్రచారం జరుగుతోంది. ఈ పథకంపై క్షేత్రస్థాయిలో జరుగుతున్న సర్వే నేపథ్యంలో ఈ ప్రచారం మొదలైంది. ఇప్పటికే ఈ పథకం ద్వారా లబ్ధిపొందుతున్న వారి వివరాలను సేకరిస్తున్న తరుణంలో మొదలైన ఈ ప్రచారం ప్రభుత్వాన్ని ఇరుకునపెట్టింది. దీంతో సర్కార్ ఇవాళ దీనిపై స్పందించింది. రైతు భరోసా ఆగిపోవడం లేదని తెలంగాణ సర్కార్

మిగతా 2లో..

## అజారుద్దీన్ మంత్రి పదవికి గండం

- అజారుద్దీన్ మైనారిటీ కోటాలో మంత్రి పదవి దక్కింది
- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ముందు చాలా మంది పోటీపడ్డారు
- అయినప్పటికీ పరిచయాలతో పదవి దక్కించుకున్నారు
- ఇప్పుడు మంత్రి పదవి డైలామాలో పడిందనే చర్చ జరుగుతోంది
- ఇప్పట్లో రాష్ట్రంలో ఎమ్మెల్సీ పదవుల భర్తీ చేసే పరిస్థితి లేదు
- దీంతో చట్టసభలకు ఎలా పంపిస్తారేనే చర్చ జరుగుతుంది



03

## 28న రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ నిరసనలు



- ఉపాధి హామీ పథకం పేరు మార్చడంపై కాంగ్రెస్ నిరసనలు తీవ్రతరం చేస్తోంది
- ఇది వరకే ఈ పేరు తొలగింపుపై పలు జిల్లాల్లో నిరసన కార్యక్రమాలు
- ఇప్పుడు ఈ కార్యక్రమాన్ని గ్రామ గ్రామాన నిర్వహించాలని యోచిస్తుంది
- ఈ నెల 28న గాంధీ చిత్రపటాలతో ఆందోళనలు చేపట్టాలని నిర్ణయం
- పార్లమెంట్‌లో గాంధీ పేరు తొలగిస్తూ కేంద్రం బిల్లును తీసుకువచ్చింది
- ఈ మేరకు టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ నిరసనకు పిలుపునిచ్చారు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్చడంపై కాంగ్రెస్ రాష్ట్రంలో నిరసనలు తీవ్రతరం చేస్తోంది. ఇది వరకే ఈ పేరు తొలగింపుపై పలు జిల్లాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు ఈ కార్యక్రమాన్ని గ్రామ గ్రామాన నిర్వహించాలని యోచిస్తుంది. ఈ నెల 28న ప్రతి గ్రామంలో గాంధీ చిత్రపటాలతో ఆందోళనలు చేపట్టాలని పార్టీ శ్రేణులకు ఆదేశాలు జారీ చేసింది. ఇటీవల జరిగిన

మిగతా 2లో..



## కేసీఆర్ పాలమూరు వ్యూహం..!

- పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం హాట్ టాపిక్‌గా మారింది
- దీనిపై అధికార కాంగ్రెస్-బీఆర్ఎస్ పార్టీ మధ్య ముద్దమే నడుస్తుంది
- తాజాగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సమరశంఖం పూరించారు
- ఎర్రవల్లిలోని ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు
- పాలమూరు ప్రాజెక్ట్‌పై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు
- త్వరలో భారీ బహిరంగ సభలను నిర్వహించాలని తేల్చేశారు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

పాలమూరురంగారెడ్డి ఎత్తిపోతల పథకం విషయంలో తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై బీఆర్ఎస్ అధినేత కె.చంద్రశేఖర్ రావు సమరశంఖం పూరించారు. శుక్రవారం ఎర్రవల్లిలోని తన నివాసంలో ఉమ్మడి మహబూబ్‌నగర్, నల్గొండ, రంగారెడ్డి జిల్లాల ముఖ్య నేతలతో ఆయన సుదీర్ఘంగా సమావేశమై పార్టీ భవిష్యత్తు కార్యాచరణను ఖరారు చేశారు. ప్రధానంగా పాలమూరురంగారెడ్డి ప్రాజెక్టుకు సంబంధించి కాంగ్రెస్ ప్రభుత్వం తక్కువ నీటి కేటాయింపులకు అంగీకరించడం ద్వారా దక్షిణ తెలంగాణ రైతాంగానికి తీరని అన్యాయం చేస్తోందని కేసీఆర్ మండిపడ్డారు. ఈ అన్యాయాన్ని ఎండగట్టడమే కాకుండా, క్షేత్రస్థాయిలో రైతులను చైతన్యపరచడానికి మూడు ఉమ్మడి జిల్లాల్లో మూడు భారీ బహిరంగ సభలను నిర్వహించాలని ఈ భేటీలో నిర్ణయించారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని పరిగిలో ఒక సభను, నల్గొండ జిల్లాలోని దేవరకొండ లేదా కొండమల్లేపల్లిలో రెండో సభను, మహబూబ్‌నగర్ జిల్లాలో అత్యంత భారీ స్థాయిలో మూడో సభను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. రాబోయే అసెంబ్లీ సమావేశాలు ముగిసిన వెంటనే ఈ బహిరంగ సభలను

మిగతా 2లో..

# రైతు భరోసా రద్దు?

( మొదటిపేజీ తరువాయి )

ఇవాళ ఫ్యాక్ట్ చెక్ ద్వారా క్లారిటీ ఇచ్చింది. ఈ పథకం ఆగిపోతున్నట్లు వస్తున్న వార్తలు అబద్ధం, నకిలీ, దురుద్దేశంతో కూడుకున్నవని వెల్లడించింది. తెలంగాణ వ్యాప్తంగా 65 లక్షలకు పైగా రైతులకు ప్రయోజనం చేకూర్చే రైతు భరోసా ఆపేయడం లేదని స్పష్టం చేసింది. నిజమైన లబ్ధిదారులకు మాత్రమే ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం అందేలా సంబంధిత జిల్లా కమిటీలు గ్రౌండ్ వెరిఫికేషన్ నిర్వహిస్తున్నాయని, ఆర్థిక శాఖ చెల్లింపు కోసం లబ్ధిదారుల జాబితాను సిద్ధం చేస్తోందని, తిరిగి తనిఖీ చేస్తోందని తెలిపింది. రైతు భరోసా ఆపేస్తున్నారనే వార్తలు లబ్ధిదారుల్ని పూర్తిగా తప్పుదోవపట్టించేవి అని పేర్కొంది. ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, జర్మన్ టెక్నాలజీ సహాయంతో, వాణిజ్య వినియోగంలో ఉన్న, ఇప్పటికీ రైతు భరోసా పొందుతున్న భూములను లబ్ధిదారుల జాబితా నుండి మినహాయించడానికి 'ఉపగ్రహ మ్యాపింగ్' జరుగుతున్నట్లు తెలిపింది. గతేడాది హైదరాబాద్, చుట్టుపక్కల, ఔటర్ రింగ్ రోడ్, రీజినల్ రింగ్ రోడ్‌లలో 4 లక్షల ఎకరాల భూమి వాణిజ్య వినియోగంలో ఉందని గ్రౌండ్ సర్వేలో వెల్లడైందని తెలిపింది. ఈ మ్యాపింగ్ ఉద్దేశం లబ్ధిదారునికి ఎంత సాగు భూమి ఉందనేది తెలుసుకోవడమే అని వెల్లడించింది. రైతు భరోసా పొందుతున్న భూమి రియల్ ఎస్టేట్ వెంచర్, కొండ, రోడ్లు లేదా ఫామ్‌హౌస్ కాదా అని ధృవీకరించడానికి కూడా ఇది సహాయపడుతుందని తెలిపింది. వాణిజ్య ప్రయోజనం కోసం ఉపయోగిస్తున్న భూములు రైతు భరోసా ఆర్థిక సహాయానికి



అర్హమైనవి కావని స్పష్టం చేసింది. మ్యాపింగ్ అనేది రికార్డులతో ఫీల్డ్ డేటాను ధృవీకరించడానికి మాత్రమే అని తెలిపింది. మ్యాపింగ్ పూర్తయిన తర్వాత, గ్రౌండ్ రియాలిటీ ఆధారంగా జాబితా నుండి తొలగింపులు ఉంటాయని పేర్కొంది.

తెలంగాణ వ్యాప్తంగా 65 లక్షల మంది లబ్ధిదారులకు గత సంవత్సరం రూ.8,500రూ.9000 కోట్లు పంపిణీ చేశామని ప్రభుత్వం తెలిపింది. ఇందులో ఎటువంటి షరతులు విధించలేదని వెల్లడించింది. తెలంగాణ ప్రభుత్వం షరతులు విధించదని, ఒక రైతు రావి లేదా ఖరీఫ్ సమయంలో పంటను పండించవచ్చని, ఇప్పటికీ అర్హత కలిగి ఉండవచ్చని తెలిపింది. ఒక సీజన్‌లో ఒకే పంట పండించినప్పటికీ ఆర్థిక సహాయం అందిస్తామని తెలిపింది. లబ్ధిదారులకు రెండు సీజన్లకు ఎకరానికి రూ.12వేలు ఇస్తామని తెలిపింది. జాబితా నుండి పేర్లు తొలగించబడి అభ్యంతరాలు ఉన్నవారు స్పష్టత కోసం జిల్లా కలెక్టర్ లేదా జిల్లా స్థాయి రెవెన్యూ అధికారులను సంప్రదించవచ్చని తెలిపింది. లబ్ధిదారుల జాబితాను సిద్ధం చేసి తిరిగి తనిఖీని కూడా నిర్వహిస్తుందని తెలిపింది. అయితే సాగవుతున్నభూములకు మాత్రమే రైతు భరోసా నిధులు అందుతాయని, వాణిజ్య వినియోగంలో ఉన్న భూములకు సంబంధించిన రైతు భరోసా ప్రయోజనాలు పొందుతున్న వారిని జాబితా నుంచితొలగించేందుకు శాటిలైట్ మ్యాపింగ్ నిర్వహిస్తున్నట్లు పేర్కొంది. గత ఏడాది ఈ పథకం కింద తొమ్మిది వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేశామని, తెలంగాణ ప్రభుత్వం రైతు భరోసా పథకం చెల్లించడానికి ఎలాంటి షరతులు విధించడం లేదని పర్భుత్వం స్పష్టం చేసింది. లబ్ధిదారులందరికీ రెండు సీజన్లకు సంబంధించి పన్నెండు వేల రూపాయలు చొప్పున ఎకరానికి ఇస్తామని ప్రభుత్వం స్పష్టం చేసింది.

# బీజేపీలోకి రాజాసింగ్

( మొదటిపేజీ తరువాయి )

చేస్తానని హడావుడి చేశారు. ఆ సమయంలో రాజీనామా చేసేశారు. ఆయన తీరుతో అప్పటికే రాష్ట్ర నేతలు విసిగిపోయారు. అంత కంటే మంచి చాన్స్ రాదని చెప్పి రాజీనామాను రెండు, మూడు రోజుల్లోనే ఆమోదించేశారు. దీంతో ఆయన బీజేపీకి దూరం అయిపోయారు. కానీ ఏ పార్టీలోనూ చేరలేకపోయారు. రాజాసింగ్‌కు మరే పార్టీ సరిపడదు. ఆయన తీరుతో ఏ పార్టీ కూడా చేర్చుకోదు. దాంతో ఆయన ఒంటరిగా మారిపోయారు. ఇటీవల బీజేపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నియమితులైన నితిన్ నబీన్‌ను రాజాసింగ్ కలిసినట్లు ఆయన అనుచరులు చెబుతున్నారు. ఈ సందర్భంగా తను తిరిగి సొంతగూటికి రావాలనుకుంటున్న విషయాన్ని పార్టీ ముఖ్యుల వద్ద ప్రస్థావించినట్లు తెలిసింది. దీనికి పార్టీ పెద్దలు కూడా అంగీకారం తెలిపినట్లు తెలుస్తోంది. అన్ని అనుకున్నట్లు జరిగితే వచ్చే నెలలోనే ఆయన తిరిగి కాషాయం కండువ కప్పుకునే అవాకాశం ఉందని తెలుస్తోంది. అసంతృప్తితో రాజాసింగ్ బీజేపీకి రాజీనామా చేయడం, దాన్ని పార్టీ ఆమోదించడం చకాచకా జరిగిపోయాయి. అయితే గతంలోనూ రాజాసింగ్ పార్టీ లైన్ దాటి చేసిన పరుష వ్యాఖ్యలను పరిగణనలోకి తీసుకుని బీజేపీ ఆయన్ను సస్పెండ్ చేసింది. గత శాసనసభ ఎన్నికల ముందే తిరిగి పార్టీలోకి తీసుకుని గోషామహల్ టికెట్‌ను బీజేపీ రాజాసింగ్‌కు ఇచ్చింది. ఆ ఎన్నికల్లో రాజాసింగ్ గెలిచి ఎమ్మెల్యే అయ్యారు. తిరిగి ఇదే కథ వచ్చే అసెంబ్లీ



ఎన్నికల్లోనూ పునరావృతం కావచ్చు. తిరిగి బీజేపీలోనే ఎన్నికల ముందు చేరి గోషామహల్ నుండి పోటీ చేసే అవకాశం లేకపోలేదు. ఎందుకంటే గోషామహల్‌లో రాజాసింగ్‌ను మించి బలమైన అభ్యర్థి బీజేపీకి దొరికే అవకాశం లేదనే చెప్పాలి.

కాగా, రాజాసింగ్ గోషామహల్ నియోజకవర్గంలో పట్టున్న నేత. బీజేపీ నుంచి ఏకైక ఎమ్మెల్యేగా గెలిచిన సందర్భాలు ఉన్నాయి. ఇది పార్టీ గుర్తింపుతో కాకుండా, నియోజకవర్గంలో ఆయనకున్న సొంత బలంగానే చూడాలి. రాజాసింగ్ 2009లో టీడీపీ నుండి జీహెచ్ఎంసీలోని మంగళ్‌హాట్‌లో కార్పొరేటర్‌గా గెలిచారు. 2014 వరకు అదే పదవిలో ఉన్నారు. ఆ తర్వాత ఆయన బీజేపీలో చేరారు. ఏ పార్టీ మారినా తన హిందుత్వ సిద్ధాంతాలను మాత్రం వదులుకోలేదు. ఇదే రాజాసింగ్ బలంగా చెప్పవచ్చు. బీజేపీలో ఉన్న అంతర్గత గొడవల కారణంగానే ఆయన బయటకు వచ్చారు. రాజాసింగ్‌కు పార్టీ గుర్తింపు కాకుండా హిందుత్వవాదిగా మంచి గుర్తింపు ఉంది. తన సొంత బలంతో వచ్చే ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా కూడా గెలిచే అవకాశాలు లేకపోలేదు. అందుకే బీజేపీ తిరిగి అతన్ని పార్టీలోకి తీసుకోవాలని భావిస్తోంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. హిందుత్వ, మోదీ పట్ల తన విధేయత చెక్కుచెదరలేదని.. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయనని స్పష్టం చేశారు. దీంతో ఆయన సొంత గూటికి చేరడం ఖాయమని తెలుస్తోంది.

యూపీ సీఎం ఆదిత్యనాథ్ సాయంతో ఆయన బీజేపీలో మళ్లీ చేరేందుకు ప్రయత్నిస్తున్నారు. కానీ అందుకు రాష్ట్ర నేతల నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చే అవకాశం కనిపించడం లేదని మరో వర్గం చెబుతుంది. కిషన్ రెడ్డి, రామచంద్రరావు, ఈటల రాజేందర్, బండి సంజయ్ ఇలా ఎవరితోనూ ఆయనకు సత్సంబంధాలు లేవు. అందుకే బీజేపీలోకి రాజాసింగ్ ఎంట్రీ అంత తేలిక కాదు. గతంలోనే ఆయనను ఓ సారి సస్పెండ్ చేసినప్పుడు ఎన్నికలకు ముందు సస్పెన్షన్ ఎత్తేసి టిక్కెట్ ఇచ్చారు. ఈ సారి కూడా ఆయనకు ఎన్నికలకు ముందే పార్టీలో చేర్చుకుని మళ్లీ టిక్కెట్ ఇవ్వొచ్చు. అప్పటి వరకూ ఆయన ఎదురు చూస్తూనే ఉండాల్సి రావొచ్చు.

# ‘సంక్షేమం’లో సర్కారోళ్లు!

( మొదటిపేజీ తరువాయి )

గౌరవ వేతన, దినసరి వేతన ఉద్యోగులకు సంబంధించి అధ్యయనాన్ని కమిటీ నిర్వహిస్తున్నది. ఈ క్రమంలోనే ప్రతి ఉద్యోగి వివరాలను ఆధార్‌తో అనుసంధానం చేయాలని సర్క్యులర్ జారీ చేసింది. ప్రతి నెలా కొద్ది మంది చొప్పున మొత్తం నాలుగు లక్షల మంది వరకు ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులు తమ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. అక్టోబర్ నాటికి మొత్తం త్రిసభ్య కమిటీకి అందిన వివరాల ప్రకారం ఒక లక్ష మంది బోగస్ ఉద్యోగులు ఉన్నట్లు వెల్లడి అయ్యింది. ఒక లక్ష మంది ఉద్యోగుల మూలంగా గడచిన దశాబ్ధకాలం బీఆర్ఎస్ ఏలుబడిలో సంవత్సరానికి రూ.1,500 కోట్ల చొప్పున మొత్తం రూ.15వేల కోట్లు తెలంగాణ ప్రభుత్వం నష్టపోయినట్లు స్పష్టమైందని సమాచారం. ఈ మొత్తాన్ని ప్రభుత్వ విభాగాల అధిపతులు, ఔట్ సోర్సింగ్ ఏజెన్సీలు, మ్యాన్ పవర్ కంపెనీలు కూడబలుక్కుని మింగినట్లు తేలిందని చెబుతున్నారు. ఈ కుంభకోణంలో అప్పటి బీఆర్ఎస్ బడా నాయకుల ప్రమేయం ఉన్నట్లు ప్రభుత్వం అనుమానిస్తున్నదని సమాచారం..

వేతనాల బిల్లులకు, క్షేత్రస్థాయిలో పనిచేసే వారికి మధ్య భారీ తేడాలు గమనించిన రాష్ట్ర ప్రభుత్వం విజిలెన్స్ విచారణకు నవంబర్ నెలలో ఆదేశించింది. కొన్ని జిల్లాల్లో ప్రభుత్వ సర్వీసులో ఉన్నవారే బినామీలుగా కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్నట్లు వెలుగు చూసిందని సచివాలయ వర్గాలు తెలిపాయి. పలువురు విభాగాల అధిపతులు తప్పుడు లెక్కలు చూపించి సర్కార్ సొమ్మును మింగినట్లు వెల్లడైందని చెబుతున్నాయి. రికార్డుల్లో కాంట్రాక్టు ఉద్యోగులుగా ఉన్నా, క్షేత్రస్థాయిలో వారి జాడ కన్పించకపోవడం కూడా విచారణాధికారులను విస్మయానికి గురిచేసింది. ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు తో పాటు ప్రభుత్వ ఉద్యోగులు ఆన్‌లైన్‌లో నమోదు చేసిన వివరాలన్నింటినీ ప్రభుత్వం విజిలెన్స్ విభాగానికి పంపించింది. ఈ డాటా ఆధారంగా మొత్తం కూపీ లాగడంతో గుట్టురట్టు అయ్యిందని విశ్వసనీయవర్గాల సమాచారం.



వేలాది మంది సర్కార్ ఉద్యోగులు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలలో లబ్ధిదారులుగా ఉన్నట్లు వెల్లడైందని తెలుస్తున్నది. ప్రభుత్వం నుంచి ప్రతి నెలా వేతనాలు పొందుతూ, సామాజిక ఫించన్లు పొందుతున్నారని సమాచారం. ఉపాధి హామీ పథకం కింద వచ్చే సొమ్మును కూడా వదిలేయకుండా తమ ఖాతాలలో వేసుకుంటున్నారని అంటున్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం కూడా దరఖాస్తు చేసుకుని ప్రభుత్వం ఇచ్చే సొమ్మును తీసుకున్నవాళ్లు కూడా ఉన్నారని ఒక అధికారి వెల్లడించారు. ఇలా సుమారు 37వేల మంది సర్కార్ ఉద్యోగులు లబ్ధి పొందినట్లు రికార్డుల్లో వెల్లడైందని ఆయన తెలిపారు. అయితే ఔట్ సోర్సింగ్, గౌరవ వేతనం పొందేవారికి సంక్షేమ పథకాలు అమలు చేయాలా లేదా అనే దానిపై ప్రభుత్వం తీసుకునే నిర్ణయం పై ఆధారపడి ఉంది. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో హుజూరాబాద్ నియోజకవర్గం ఉప ఎన్నికల్లో గెలుపొందేందుకు దళిత బంధు పథకాన్ని పూర్తి సబ్సిడీతో అమలు చేశారు. ఎంపికైన లబ్ధిదారుడికి రూ.10 లక్షల చొప్పున అందచేశారు. ఈ పథకం కోసం ప్రభుత్వ ఉద్యోగులు కూడా అర్హులేనని కేసీఆర్ ప్రకటించడంతో, పలువురు ఉద్యోగులు దరఖాస్తు చేసుకుని లబ్ధి పొందారు. పేద దళితుల కోసం అమలు చేయాల్సిన పథకాన్ని ఆ వర్గంలోని ప్రభుత్వ ఉద్యోగులకు కూడా వర్తింపచేయడం కేసీఆర్‌కే చెల్లుబాటు అయ్యిందంటూ అప్పట్లో విమర్శలు కూడా వచ్చాయి. కఠిన నిబంధనలు అమలు చేయాల్సిన కేసీఆరే, నిబంధనలు రద్దు చేసి తప్పు చేస్తే శిక్షించేవారు ఎవరనే ప్రశ్నలు అప్పట్లో తలెత్తాయి. మరి ఇప్పుడు ఈ మొత్తం అధికారులపై ఎలాంటి చర్యలు ఉంటాయన్నది ఉద్యోగ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

# 'మా అయ్య తెలంగాణ తెచ్చిన మొనగాడు'



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ మరోసారి నిప్పులు చెరిగారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మాట్లాడుతూ.. ఎన్నికల ప్రచారం వేళ కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు సోనియా, ప్రియాంక గాంధీ మీద ఒట్టు పెట్టి హామీలు ఇచ్చి.. అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని ఎగవేశారని మండిపడ్డారు. నెలకు రూ.2,500 ఇవ్వడానికి ముఖం లేదు కానీ.. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేస్తామంటూ ప్రకటనలు చేస్తున్నారని మండిపడ్డారు.

సీఎం పేరు ఎనుముల రేవంత్ రెడ్డి కాదు ఎగవేతల రేవంత్ రెడ్డి అంటూ ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్ రెడ్డి పెద్ద పెద్ద గొంతుతో మాట్లాడుతున్నారని విమర్శించారు. రోడ్లపై పెయింట్ వేసుకునే రేవంత్ రెడ్డి పెద్ద స్థాయికి వస్తే మంచిదే.. కానీ మంచి పనులతో రావాలని సూచించారు. పేమెంట్ కోటాలో సీఎం అయ్యి.. ఇప్పుడు కూడా నెలనెలా న్యూఢిల్లీకి సంచులు పంపుతున్నారని ఆరోపించారు. రోజూ తిట్ల పురాణం తప్ప ఇంకోటి లేదంటూ సీఎం రేవంత్ వ్యవహార శైలిని ఎండగట్టారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిది ఏం భాష? అంటూ ప్రశ్నించారు. ‘‘మా నాన్న తెలంగాణ తెచ్చిన మొనగాడు. ఆ పేరు నేను గర్వంగా చెప్పుకుంటా’’ అని కేటీఆర్ స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికల్లో కొడంగల్‌లో రేవంత్‌రెడ్డిని ఎమ్మెల్యేగా కూడా గెలవకుండా చేయడమే తమ లక్ష్యమని అన్నారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్ డీపీఆర్‌ను వెనక్కి పంపినప్పుడు కేసీఆర్ ప్రశ్నిస్తే, దానికి ప్రతిగా ఇప్పుడు ఆయన్నే విమర్శించడం అన్యాయమని మండిపడ్డారు.

హైదరాబాద్ గల్లీల్లో తిరిగిన తాను సైతం తెలుగు, ఉర్దూ, ఇంగ్లీషులో బూతులు తిట్టగలనని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డిని జాగ్రత్తగా చూసుకోవాలంటూ ఆయన భార్య గీతమ్మకు సూచించారు. ఏనుగు లాంటి కేసీఆర్‌ను తిడుతున్నారు.. చావు కోరుకుంటున్నారన్నారు. కోటి మంది మహిళలకు జనవరి ఒకటి నుంచి నెలకు రూ. 2,500 ఇస్తామని శపథం చేయాలంటూ రేవంత్ రెడ్డిని కేటీఆర్ ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఎన్నికల వేళ హామీ ఇచ్చినట్లు తులం బంగారం ఇస్తామని శపథం చేయాలన్నారు.

బీఆర్ఎస్‌కు అండగా నిలుస్తున్న హైదరాబాద్ వాసులకు పాదాభివందనం చేసినా తప్పులేదని పేర్కొన్నారు. నిజమైన మార్పు గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో ప్రారంభమైందని సంతోషం వ్యక్తం చేశారు. రెవెన్యూ మంత్రి కొడుకు భూములు కబ్జా చేస్తుంటే కేసు పెట్టిన పోలీసు అధికారిని లూప్ లైన్లో పెట్టారని విమర్శించారు. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే పేరు గాంధీ... చేసేవి మాత్రం గాడ్సే పనులు, భూకబ్జాలంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌లో చేరి బీఆర్ఎస్‌లోనే ఉన్నామని చెబుతున్నారని చెప్పారు. స్పీకర్ కళ్లు ఉండి చూడలేని ధృతరాష్ట్రునిలా తయారయ్యారని వ్యంగ్యంగా అన్నారు. ఎన్నికలకు భయపడి పది మంది ఎమ్మెల్యేలు దిక్కుమాలిన రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బయటకు రావాలంటూ కాంగ్రెస్ నేతలు అంటున్నారన్నారు. కేసీఆర్ ఒక్క మీటింగ్, ప్రెస్ మీట్ పెడితేనే ముచ్చెమటలు పట్టాయి.. చలిజ్వరం వచ్చిందంటూ కాంగ్రెస్ నేతలను ఉద్దేశించి ఈ వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ అసెంబ్లీకి వస్తే రేవంత్ రెడ్డి గుండె ఆగి చస్తారని స్పష్టం చేశారు. తన తండ్రిని తిడుతున్నందుకు తనకు చాలా కోపంగా ఉందన్నారు. తాను గుంటూరులో చదివితే తప్పేమిటని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి లాగా చదువు లేకుండా తిరగలేదన్నారు. తాను ఆంధ్రాలో చదివితే తప్పు అట కానీ ఆయన ఆంధ్రా అల్లుడిని తెచ్చుకున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. మరి రేవంత్ రెడ్డిని భీమవరం బుల్లోడు అనాలా? అంటూ ప్రశ్నించారు. అమెరికాలో ఎవరి పని వారు చేసుకోవాలి.. తాను చేసుకుంటే తప్పా? అని పేర్కొన్నారు. ఆయనలా తాను దొంగ పనులు చేయలేదని తెలిపారు. రేవంత్ రెడ్డికి ఏమీ తెలియదన్నారు. తాను తన తండ్రి పేరు చెప్పుకుంటే తప్పేమిటి? తెలంగాణ తెచ్చిన మొనగాని పేరు చెప్పుకుంటే తప్పా? అని కేటీఆర్ ప్రశ్నించారు. దిల్లీకి సంచులు మోసుకుంటూ గులాం లాగా తాము బతకబోమని.. తెలంగాణ పౌరుషంతో బతుకుతామని కేటీఆర్ స్పష్టం చేశారు. కేసీఆర్‌ను మళ్లీ ముఖ్యమంత్రి కానివ్వబోమని రేవంత్ రెడ్డి అంటున్నారు... ఆయన్ని కొడంగల్‌లో గెలవకుండా చేద్దామంటూ పార్టీ శ్రేణులకు కేటీఆర్ పిలుపునిచ్చారు. పాలమూరు రంగారెడ్డి గురించి కేసీఆర్ అడిగితే సమాధానం చెప్పలేక ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారంటూ కాంగ్రెస్ నేతలపై మండిపడ్డారు. హైదరాబాద్‌లో కార్పొరేషన్లు చేసినా గెలిపించే బాధ్యత తీసుకోవాలని ప్రజలకు ఆయన సూచించారు. 2026లో గట్టిగా కష్టపడితే... 2027లో ఎన్నికల వాతావరణ వస్తుందన్నారు. కేసీఆర్‌ను మళ్లీ ముఖ్యమంత్రి చేసుకునే వరకు పోరాడదామంటూ పార్టీ శ్రేణులకు కేటీఆర్ పిలుపునిచ్చారు. దమ్మంటే శేరిలింగంపల్లి రావాలి, ఉప ఎన్నికల్లో తేల్చుకుందామంటూ ఎమ్మెల్యే గాంధీకి కేటీఆర్ సవాలు విసిరారు. కేసీఆర్ దయతో అరికెపూడి గాంధీ ఎమ్మెల్యేగా గెలిచారని గుర్తు చేశారు. ఈ ప్రభుత్వం చేస్తున్నది కూల్చివేతలు, పేల్చివేతలు, ఎగవేతలు మాత్రమేనని ఆయన పేర్కొన్నారు.

# 28న రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ నిరసనలు

( మొదటిపేజీ తరువాయి )

పార్లమెంట్ సమావేశాల్లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థానంలో "వీబీజీరామ్ జీ" 2025 అనే నూతన బిల్లును కేంద్రప్రభుత్వం తీసుకవచ్చింది. అయితే మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం 2006 ఫిబ్రవరి 2న అమలులోకి వచ్చింది. ఈ పథకం కింద గ్రామంలో దారిద్ర రేఖ దిగువ గల ప్రతి కుటుంబానికి తప్పనిసరిగా 100 రోజుల పని ఇచ్చేలా చట్టం చేయబడింది. 2009లో ఈ పథకానికి మహాత్మా గాంధీ పేరు జోడించబడింది. ప్రస్తుతం ఈ పథకం స్థానంలో కేంద్రం 'వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవికా మిషన్' వీబీజీరామ్ జీ బిల్లుకు ఆమోదం తెలిపింది. ఈ పథకం గ్రామీణ ప్రాంతాల్లో అవసరమైన వారికి 125 రోజుల పాటు పనిని కల్పిస్తుంది. అయితే ఈ పథకంలో మహాత్మాగాంధీ పేరును తొలగించడాన్ని ప్రతిపక్షాలు తీవ్రంగా తప్పుబడుతున్నాయి. గాంధీ పేరును తొలగించడం అంటే ఆయనను అవమానపరచడమేనని ఆందోళన చేస్తున్నాయి. ఈ సందర్భంగా టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు చూస్తోందని.. దీనికి నిరసనగా ఈ నెల 28న రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాల్లో మహాత్మా గాంధీ చిత్రపటాలతో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని భారీ ఎత్తున నిర్వహించాలని ఆయన పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఉపాధి హామీ పథకంలో మహాత్మా గాంధీ పేరును తొలగించేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని మహేష్ కుమార్ గౌడ్ మండిపడ్డారు. ఈ విషయాన్ని గ్రామీణ ప్రాంత ప్రజలకు వివరించాలని ఏఐసీసీ ఇచ్చిన పిలుపు మేరకు ఇప్పటికే జిల్లా కేంద్రాల్లో నిరసనలు విజయవంతంగా పూర్తయ్యాయని ఆయన గుర్తు చేశారు. ఇప్పుడు ఈ పోరాటాన్ని గ్రామ స్థాయికి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఎన్నో పోరాటాల ఫలితంగా కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన పథకం ఉపాధి హామీ. గ్రామీణ ప్రాంత పేదలకు, కూలీలకు ఈ పథకం ఒక భరోసాగా నిలుస్తోందని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. అయితే, కేంద్ర ప్రభుత్వం తన బాధ్యతల నుంచి తప్పుకోవాలని చూస్తోందని, నిధుల కోత విధిస్తూ పథకాన్ని నీరుగార్చేందుకు కుట్ర చేస్తోందని ఆయన ఆరోపించారు. బీజేపీ అవలంబిస్తున్న ఈ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని ఆయన కోరారు. ఈ నెల 28న రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో గాంధీ విగ్రహాల వద్ద లేదా గాంధీ చిత్రపటాలను చేతబూని నిరసనలు తెలియజేయాలని ఆయన సూచించారు. ‘కాంగ్రెస్ పార్టీ అంటే సామాజిక న్యాయం, పనికి ఇచ్చే గౌరవం. ఈ సందేశాన్ని ప్రతి ఇంటికి చేరవేయాలి’ అని ఆయన కార్యకర్తలకు సూచించారు.



ఈ నిరసన కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని మహేష్ కుమార్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. గ్రామీణ ఉపాధి హామీ పథకానికి మహాత్మగాంధీ పేరును తొలగిస్తూ కేంద్రం తీసుకున్న చర్యలను ఖండిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా డీఎంకే ఇచ్చిన పిలుపు మేరకు కూటమి పార్టీల మద్దతుతో నిరసనలు హోరెత్తించారు. అన్ని జిల్లా కేంద్రాలలో డిఎంకే కూటమి పార్టీల నేతలు ధర్నాలు నిర్వహించాయి. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థానంలో కేంద్రం కొత్తగా వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్, అజీవికా మిషన్- గ్రామీణ(వీబీ -జీరామ్‌జీ)గా మారుస్తూ లోక్ సభలో బిల్లును తీసుకొచ్చిన విషయం తెలిసిందే. దీనిని వ్యతిరేకిస్తూ తొలుత కాంగ్రెస్ నేతృత్వంలో నిరసనలు హోరెత్తాయి. తాజాగా డీఎంకే నేతృత్వంలో రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలకు ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి దురై మురుగన్ పిలుపునిచ్చారు. ఆ పార్టీ అధ్యక్షుడు స్టాలిన్ ఆదేశాలతో బుధవారం ఉదయం రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు హోరెత్తాయి.

# కేసీఆర్ పాలమూరు వ్యూహం..!

( మొదటిపేజీ తరువాయి )

ప్రారంభించాలని కేసీఆర్ నేతలకు దిశానిర్దేశం చేశారు. సంక్రాంతి పండుగ కంటే ముందే ఒక సభను నిర్వహించి, పండుగ తర్వాత మిగిలిన రెండు సభలను పూర్తి చేయాలా? లేక మూడు సభలను సంక్రాంతి తర్వాతే వరుసగా నిర్వహించాలా? అనే అంశంపై తేదీలను త్వరలోనే అధికారికంగా ప్రకటించనున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో గ్రామీణ ప్రాంతాల్లో పార్టీ ఆశించిన ఫలితాలను సాధించలేకపోయిన నేపథ్యంలో, మళ్ళీ ‘నీళ్లునిధులునియామకాలు’ అనే నినాదంతో ప్రజల్లోకి వెళ్లాలని కేసీఆర్ కృతనిశ్చయంతో ఉన్నారు. ముఖ్యంగా ఈ మూడు సభలకు కేసీఆర్ స్వయంగా హాజరై ప్రసంగించబోతుండటంతో అటు పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది. గత పదేళ్ల తమ పాలనలో చేసిన అభివృద్ధిని, ప్రస్తుతం రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పోలుస్తూ ప్రజల్లోకి వెళ్లాలని, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడంలో వెనకడుగు వేయకూడదని ఆయన నేతలకు స్పష్టం చేశారు. ఈ సభల ద్వారా దక్షిణ తెలంగాణలో బీఆర్ఎస్ తన పట్టును తిరిగి నిరూపించుకోవాలని చూస్తోంది. అయితే కేసీఆర్ ప్రభుత్వాన్ని ఓడించడంతో వచ్చిన ఆత్మవిశ్వాసమో ఏమో కానీ... అవకాశం వచ్చినప్పుడల్లా కేసీఆర్‌పై విరుచుకు పడుతుంటారు. గత ఆదివారం వీరిద్దరు పరస్పర విమర్శల బాణాలు ప్రయోగించారు. పంచాయతీ ఎన్నికలలో బీఆర్ఎస్‌కు ఆశాజనకమైన ఫలితాలు రావడం కేసీఆర్‌లో ఉత్సాహం నింపి ఉండవచ్చు. పార్టీ ఎమ్మెల్యేల,ఎమ్మెల్సీలతో సుదీర్ఘ సమావేశాన్ని నిర్వహించి ఆ తరువాత మీడియాతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన ద్విముఖ వ్యూహం అమలు చేసినట్లు కనిపిస్తుంది. ఒకటి నీళ్ల సెంటిమెంట్ రాజకీయం, మరొకటి కాంగ్రెస్ ప్రభుత్వ తీరును ఎండగట్టడం. రేవంత్ మాత్రం కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి నీటి కేటాయింపులపై చర్చించాలని సవాల్ చేయడమే కాక, మొత్తం సమస్యలకు కేసీఆర్ కారణమని వాదించారు. అయితే కాంగ్రెస్ ఎన్నికల హామీల అమలు జోలికి పోకుండా కేసీఆర్‌పై వ్యక్తిగత విమర్శలకు ప్రాధాన్యం ఇచ్చారు. కేసీఆర్ కుటుంబ పరిణామాలను వాడుకోవడం ద్వారా రాజకీయం చేయడానికి యత్నించినట్లు కనబడుతోంది. కేసీఆర్ వాదనలోని బలాబలాలు చూద్దాం.. కృష్ణా జలాల



విషయంలో తెలంగాణకు అన్యాయం జరుగుతోందని, రెండేళ్లలో పాలమూరురంగారెడ్డి నీటి పారుదల ప్రాజెక్టుకు సంబంధించి తట్టెడు మట్టి తీయలేదని, దీనిపై ప్రజా యుద్ధం చేస్తామని కేసీఆర్ ప్రకటించారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒత్తిడితోనే కేంద్రం డీపీఆర్‌ను వెనక్కి పంపిందని ఆరోపించారు. అంతేకాకుండా... 45 టీఎంసీల నీరు కేటాయిస్తే చాలని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కేంద్రానికి లేఖ రాశారని విమర్శించారు. ఏపీ ప్రభుత్వం గోదావరి జలాలను అక్రమంగా వాడుకుంటున్నా ప్రభుత్వం పెద్దగా స్పందించడం లేదని ధ్వజమెత్తారు. ఇదే క్రమంలో బీజేపీపై కూడా విరుచుకుపడుతూ తెలంగాణకు పట్టిన శని అని వ్యాఖ్యానించారు. బీజేపీ లోక్ సభ ఎన్నికలలో ఎనిమిది సీట్లు గెలుచుకున్నా పంచాయతీ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీనే బాగా ముందంజలో ఉంది. దాంతో బీజేపీ ప్రభావాన్ని మరింత తగ్గించడానికి ఆయన ఈ వ్యాఖ్యలు చేసినట్లు కనిపిస్తోంది.

నీటి సమస్యను సెంటిమెంట్ కోసం ఆయన మాట్లాడినా.. అసలు లక్ష్యం రేవంత్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు చేయడమే. తెలంగాణ, ఏపీ నేతలు నీటిని ఎంత సమర్థంగా వాడుతున్నారన్నది పక్కబెడితే, అవసరమైనప్పుడల్లా రాజకీయ ప్రయోజనాల కోసం ప్రయత్నిస్తుంటారు. ఇప్పుడు కూడా ఆ ధోరణినే అనుసరించినట్లు అనిపిస్తోంది. ఏపీలో చంద్రబాబు ప్రభుత్వం ప్రతిపాదించిన పోలవరంనల్లమల సాగర్ ప్రాజెక్టు అక్కడి ప్రజలను మభ్యపెట్టడానికే అన్నది ఎక్కువ మంది భావన. అయినా తెలంగాణ నేతలు అలాంటి వాటిని బూచిగా చూపించే యత్నం చేస్తుంటారు.

## జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు దేవీ ప్రసన్నకు ఘన సత్కారం



- అశ్వారావుపేటలో యూత్ కాంగ్రెస్ రివ్యూ మీటింగ్
- దేవీ ప్రసన్నకు ఘన సత్కారం
- యూత్ కాంగ్రెస్ బలోపేతంపై పిలుపు

**అశ్వారావుపేట, విశాలభారతి:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూత్ కాంగ్రెస్ రివ్యూ మీటింగ్ అశ్వారావుపేటలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షురాలిగా ఇటీవల నియమితులైన దేవీ ప్రసన్నను దమ్మపేట యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కాకా రమేష్ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆమెకు యూత్ కాంగ్రెస్ శ్రేణులు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చీకటి కార్తీక్, అశ్వారావుపేట నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుంపుల రవితేజ, అశ్వారావుపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నాగ కిషోర్, ములకలపల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోడిమే వంశీ, అన్నపురెడ్డిపల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వేముల నరేష్, చండ్రుగొండ మండల అధ్యక్షుడు చిన్నంశెట్టి మహేష్ పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు దేవీ ప్రసన్న మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ బలోపేతంలో యూత్ కాంగ్రెస్ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో యువత ముందుండాలని సూచించారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేయడంతో పాటు పార్టీ విధానాలు, సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. రానున్న రోజుల్లో పార్టీకి మరింత బలం చేకూర్చేలా యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని ఆమె కోరారు. సమావేశం ఉత్సాహభరితంగా కొనసాగగా, పార్టీ లక్ష్య సాధనకు కట్టుబడి పనిచేస్తామని యూత్ కాంగ్రెస్ నాయకులు ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# అజారుద్దీన్ మంత్రి పదవికి గండం

- అజారుద్దీన్ మైనారిటీ కోటాలో మంత్రి పదవి దక్కింది
- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ముందు చాలా మంది పోటీపడ్డారు
- అయినప్పటికీ పరిచయాలతో పదవి దక్కించుకున్నారు
- ఇప్పుడు మంత్రి పదవి డైలామాలో పడిందనే చర్చ జరుగుతోంది
- ఇప్పట్లో రాష్ట్రంలో ఎమ్మెల్సీ పదవుల భర్తీ చేసే పరిస్థితి లేదు
- దీంతో చట్టసభలకు ఎలా పంపిస్తారేనే చర్చ జరుగుతుంది



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

మహమ్మద్ అజారుద్దీన్.. తెలంగాణలో కేబినెట్ లో మంత్రి ఆయన ఇటీవల జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల సమయంలో మైనారిటీ కోటాలో ఆయనకు మంత్రి పదవి దక్కింది. ఉప ఎన్నికకు ముందు మంత్రి పదవి కోసం చాలా మంది నేతలు పోటీ పడ్డారు.. అయినప్పటికీ.. కాంగ్రెస్ హైకమాండ్ తో తనకు ఉన్న పరిచయాలతో మైనారిటీ కోటాలో అజారుద్దీన్ మంత్రి పదవి దక్కించుకున్నారు. అయితే ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ కాకుండానే ఆయన మంత్రి అయ్యారు. కానీ ఇప్పుడాయన మంత్రి పదవి డైలామాలో పడిందనే చర్చ జరుగుతోంది. ఇప్పట్లో రాష్ట్రంలో ఎమ్మెల్సీ పదవుల భర్తీ చేసే పరిస్థితి లేదు. దాంతో అజారుద్దీన్ ను చట్టసభలకు ఎలా పంపిస్తారు..ఈ విషయంలో రేవంత్ సర్కార్ ఏం చేస్తారనేది మాత్రం హాట్ టాపిక్ గా మారింది.

గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజారిటీతో విజయం సాధించింది. దాంతో కాంగ్రెస్ సర్కార్ గవర్నర్ కోటాలో ఇద్దరు నేతల పేర్లను నామినేట్ చేసింది. ఇందులో కోదండరామ్, అమీర్ అలీ ఖాన్‌కు చాన్స్ ఇచ్చారు.. అప్పటికే బీఆర్ఎస్ పార్టీ ఇద్దరు నేతలకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలు నామినేట్ చేసింది. కానీ అప్పటి గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ ఈ ఇద్దరి పేర్లను తిరస్కరించింది. దాంతో దాసోజు శ్రావణ్, మాజీ ఎమ్మెల్యే కుర్ర సత్యనారాయణ సుప్రీంకోర్టుకు వెళ్లారు. తమ పేర్లను తిరస్కరించి.. కాంగ్రెస్ ప్రభుత్వం మరో ఇద్దరు పేర్లను సిఫారసు చేయడాన్ని కోర్టులో వ్యతిరేకించారు. చివరకు ఇరు వర్గాల వాదనలు విన్న సుప్రీం.. కోదండరామ్, అమీర్ అలీఖాన్ పేర్లను రద్దు చేసింది. ఆ తర్వాత తిరిగి అమీర్ ఖాన్ స్థానంలో అజారుద్దీన్ పేరును చేర్చినా ప్రభుత్వం.. మరోసారి గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా మరోసారి నామినేట్ చేశారు.. అయితే వీళ్ల నియమాలకు సంబంధించి సుప్రీం కోర్టు నుంచి ఇంకా గ్రీన్ సిగ్నల్ రాలేదు..

వాస్తవానికి ఎమ్మెల్యే కాకుండా ఎవరైనా మంత్రి పదవి స్వీకరిస్తే.. సుమారు ఆరు నెలలలోపు ఏదైనా చట్టసభలకు ఎన్నిక కావాలి.. ఇప్పుడు ఆజారుద్దీన్ మంత్రి పదవి స్వీకరించి. రెండు నెలలు అవుతోంది. ఆయనకు ఇంకా నాలుగు నెలల సమయం ఉంది. ఆలోపు ఆయన ఎమ్మెల్సీగా ఎన్నిక కావాల్సి ఉంటుంది. కానీ ఇప్పట్లో అజారుద్దీన్ కు ఎమ్మెల్సీ దక్కే పరిస్థితులు కనిపించడం లేదు. ప్రస్తుతం ఈ ఇద్దరు ఎమ్మెల్సీల కేసు సుప్రీంకోర్టులో పెండింగ్ లో ఉంది. దీనికి సంబంధించిన సుప్రీం కోర్టు ఇంకా గ్రీన్ సిగ్నల్ ఇవ్వలేదు. మరోవైపు వచ్చే ఏడాది నవంబర్ వరకు ఒక్క ఎమ్మెల్సీ కూడా ఖాళీ అయ్యే అవకాశం లేకపోవడంతో అజారుద్దీన్ మంత్రి పదవి ఉంటుందా లేదా అనే అంశంపై సందిగ్ధత నెలకొంది.

మొత్తంమీద అజారుద్దీన్ కు మరో నాలుగు నెలల సమయం ఉంది. ఆలోపు సుప్రీంకోర్టు తీర్పు వీరికి అనుకూలంగా వస్తే.. అజారుద్దీన్ పదవి గండం నుంచి తప్పించుకుంటారు. అలా కాకుండా తీర్పులో ఏదైనా తేడా కొడితే మాత్రం.. ఆయన పదవి నుంచి తప్పుకోవాల్సిందే.. అలా జరగకుండా ఉండాలంటే మరో ఆప్షన్ ఉందని అంటున్నారు. ప్రస్తుతం ఎమ్మెల్సీ లేదా.. ఎమ్మెల్యేగా ఉన్న ఎవరైనా సభ్యుడు తన పదవికి రాజీనామా చేసి.. అజారుద్దీన్ ను చట్టసభలకు పంపించాలి.. ఇది సాధ్యం కాకపోవచ్చు. ఎందుకంటే.. కాంగ్రెస్ పార్టీలో పదవి దక్కడం ఎంత కష్టమో.. తమ పదవులు వదులుకోవడం అసాధ్యం.. కానీ రేవంత్, అజారుద్దీన్ కోసం తన పదవిని త్యాగం చేసే నేత విషయంలోనే చర్చ జరుగుతోంది. ఇదే జరిగితే.. మరో ఎమ్మెల్సీ కోదండరామ్ పరిస్థితి ఎంటన్న చర్చ సైతం లేకపోలేదు. ఆయన కూడా తనకు పదవి ఎప్పుడా అని ఎదురుచూస్తున్నారు..

అజారుద్దీన్ కు మంత్రి పదవిపై ఇప్పుడు రకరకాల చర్చ జరుగుతోంది. అయితే అజారుద్దీన్ విషయంలో సీఎం రేవంత్ రెడ్డి ఎలాంటి వ్యూహంతో ముందుకు వెళ్తారో అనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఇక్కడే మరో చర్చ సైతం జరుగుతోంది. ఖైరతాబాద్‌లో ఎమ్మెల్యే దానం నాగేందర్ రాజీనామాకు రెడీ అయ్యారు. త్వరలోనే ఖైరతాబాద్‌లో బైపోల్ వస్తుందని అంటున్నారు. ఒకవేళ దానం నాగేందర్ తన పదవికి రాజీనామా చేసి.. ఆ స్థానంలో అజారుద్దీన్ పోటీ చేయిస్తారని టాక్ సైతం వినిపిస్తోంది. మొత్తం మీద సుప్రీంకోర్టులో అజార్‌కు ఎదురుదెబ్బ తిగిలితే మాత్రం.. అజారుద్దీన్ పోస్టు ఊస్ట్ అని అధికార పార్టీ నేతలే తెగ చర్చించుకుంటున్నారు.

# ఢిల్లీకి సీఎం



( మొదటిపేజీ తరువాయి )

ఈ సమావేశంలో విస్తృతంగా చర్చించనున్నారు. ముఖ్యంగా దేశవ్యాప్తంగా ఓబీసీలకు కాంగ్రెస్ పార్టీ అనుసరించాల్సిన కార్యాచరణ, సామాజిక న్యాయం అంశంపై స్పష్టమైన దిశానిర్దేశం చేసే అవకాశముందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. ఈ సమావేశానికి సంబంధించి తుది తేదీని ఖరారు చేయడానికి ఈనెల 27న ఢిల్లీలో జరిగే.. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశాల అనంతరం ఓబీసీ జాతీయ సలహా మండలి ప్రత్యేకంగా భేటీ కానుంది. ఈ భేటీలో హైదరాబాద్ సమావేశానికి సంబంధించిన తేదీ, ఎజెండా, ఇతర ఏర్పాట్లపై నిర్ణయం తీసుకోనున్నారు.

సీడబ్ల్యూసీ సమావేశం అనంతరం పార్టీ అగ్ర నాయకత్వం.. ఈ సమావేశాన్ని అత్యంత ప్రణాళికాబద్ధంగా నిర్వహించేందుకు దృష్టి సారించినట్లు తెలుస్తోంది. హైదరాబాద్‌లో జరిగే ఈ సమావేశంలో ఓబీసీ జాతీయ సలహా మండలి ఎజెండాతో పాటు.. శిక్షణ తరగతులు కూడా నిర్వహించనున్నట్లు సమాచారం. ఈ సమావేశానికి హాజరై చర్చల్లో పాల్గొనాల్సిందిగా.. ఓబీసీ జాతీయ సలహా మండలి సభ్యుడు, మాజీ ఎంపీ హనుమంతరావుకు అధికారిక ఆహ్వానం అందినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఆయనతో పాటు దేశవ్యాప్తంగా పలువురు కీలక ఓబీసీ నేతలు ఈ సమావేశంలో పాల్గొనే అవకాశముంది.<ఇదిలా ఉండగా, ఈనెల 27న ఢిల్లీలో జరిగే సీడబ్ల్యూసీ సమావేశాలకు హాజరయ్యేందుకు..సీఎం రేవంత్ రెడ్డి శుక్రవారం ఢిల్లీకి వెళ్లనున్నారు. పార్టీ అగ్రనాయకత్వంతో కీలక అంశాలపై చర్చించడమే కాకుండా, తెలంగాణకు సంబంధించిన పెండింగ్ అంశాలపై కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించే దిశగా ఆయన ప్రయత్నాలు చేయనున్నట్లు సమాచారం. సీడబ్ల్యూసీ సమావేశం అనంతరం సీఎం రేవంత్ రెడ్డి కేంద్రంలోని సంబంధిత శాఖల మంత్రులతో.. విడివిడిగా సమావేశమై రాష్ట్రానికి సంబంధించిన నిధులు, ప్రాజెక్టులు, అనుమతులు వంటి అంశాలపై చర్చించనున్నారని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. సీఎం రేవంత్ రెడ్డి ఈనెల 28న రాత్రి తిరిగి హైదరాబాద్‌కు చేరుకోనున్నారని, ఆ తర్వాత ఈనెల 29న జరగనున్న అసెంబ్లీ సమావేశాలకు హాజరవుతారని ప్రభుత్వ వర్గాలు స్పష్టం చేశాయి. అసెంబ్లీ సమావేశాల్లో పలు కీలక అంశాలపై ప్రభుత్వం తరపున సీఎం స్పందించే అవకాశం ఉందని తెలుస్తోంది. సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు సంధించారు. పది నెలల్లో 25 సార్లు, 50 రోజులు ఢిల్లీకి పోయివస్తివి అంటూ ధ్వజమెత్తారు. పోను 25 సార్లు, రాను 25 సార్లు.. నీ ఢిల్లీ పెద్దల చుట్టూ ప్రదక్షిణలు చేసి సిల్వర్‌జూబ్లీ కూడా చేస్తివని ఎద్దేవా చేశారు. తట్టా మట్టి తీసింది లేదు, కొత్తగా చేసింది అసలే లేదంటూ విమర్శించారు. అన్నదాతలు అరిగోసలు పడుతున్నారని, గురుకులాలు గాల్లో దీపాల్లా మారాయని, వైద్యం కుంటుపడిందని, విద్యావ్యవస్థ గాడి తప్పిందన్నారు. మూసి, హైడ్రా పేరుతో పేదోళ్ల పొట్టలు కొట్టారని, 420 హామీలను మడతపెట్టి మూలకు వేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పండగలు పండగల్లా లేవని, ఆడబిడ్డలకు చీరలు అందనేలేవని, అవ్వాతాతలు అనుకున్న పింఛను, తులం బంగారం జాడే లేదని ఫైరయ్యారు. స్కూటీలు, కుట్టు మిషిన్లు లేనేలేవని, అయినా ఢిల్లీకి పోయిరావాల్సిందేనంటూ ఎద్దేవా చేశారు.

సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీ పర్యటనలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు గుప్పించారు. ఎక్స్‌లో ఒకటి నుంచి 50 వరకు అంకెలు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ టూర్ పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే కేటీఆర్ సోషల్ మీడియా ఎక్స్ (X) వేదికగా కామెంట్స్ చేశారు. "పైసా పనిలేదు రాష్ట్రానికి రూపాయి లాభం లేదు.. 10నెలలు 25 సార్లు 50 రోజులు.. పోను 25 సార్లు, రాను 25 సార్లు, నీ ఢిల్లీ పెద్దల చుట్టూ ప్రదక్షిణలు చేసి సిల్వర్ జూబ్లీ కూడా చేస్తివి. తట్టా మట్టి తీసింది లేదు.. కొత్తగా చేసింది అసలే లేదు.. అయినను పోయి రావాలె హస్తినకు.

# స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను కలిసిన మంగ్రాస్ పల్లి కాంగ్రెస్ నాయకులు



**నూతన గ్రామపంచాయతీ అభివృద్ధి, రాజకీయ పరిణామాలపై చర్చ**

**విశాలభారతి, వికారాబాద్ ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి, వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ ను బంట్వారం మండల పరిధిలోని మంగ్రాస్ పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంగ్రాస్ పల్లి నూతన గ్రామపంచాయతీగా ఏర్పడిన నేపథ్యంలో గ్రామాభివృద్ధి, స్థానిక అవసరాలు, ప్రస్తుత రాజకీయ పరిణామాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ భేటీలో ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ, రాజకీయాల్లో గెలుపు-ఓటములు సహజమని పేర్కొంటూ, ఓడినా గెలిచినా ప్రజలతో మమేకమై ప్రజల కోసం నిరంతరం పనిచేయాలన్నదే నాయకుల కర్తవ్యమన్నారు. బంట్వారం మండలంలో నూతనంగా గ్రామపంచాయతీగా అవతరించిన మంగ్రాస్ పల్లికి అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి లబ్ధిదారుడికి చేరేలా గ్రామస్థాయిలో సమర్థంగా పనిచేయాలని సూచించారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి ఫలాలు క్షేత్రస్థాయిలో కనిపించేలా కృషి చేయాల్సిన అవసరాన్ని ఆయన నొక్కిచెప్పారు. ప్రారంభం నుంచే ప్రతి ఎన్నికలో కాంగ్రెస్ పార్టీకి మంగ్రాస్ పల్లి గ్రామం సంపూర్ణ మద్దతు ఇస్తోందని, ఆ గ్రామ ప్రజలపై తనకు ప్రత్యేకమైన అనుబంధం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బేగరి నర్సిములు, హనుమంతు, పంజుగుల బాలయ్య, మల్లేశం, రుకుమోద్దిన్, వడ్ల నర్సిములు, కావలి అనంతి పాల్గొన్నారు. అలాగే యువ నాయకులు సాయిని లక్ష్మీకాంత్ రెడ్డి, నాజీమ్, కావలి జగదీశ్వర్, సాయిని బల్వంత్ రెడ్డి, బేగరి శ్రీనివాస్, కృష్ణకాంత్, వడ్ల శేఖర్, పంజుగుల నరేందర్, బాల్ రాజు, అంజిలయ్య, బేగరి నరేందర్, పంజుగుల ప్రవీణ్ కుమార్, వడ్ల నగేష్, పీలారం మధు కుమార్, మొద్గుంపురం ప్రశాంత్ తదితరులు పాల్గొని గ్రామాభివృద్ధికి సంబంధించిన అంశాలపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

# ప్రయాణికులకు దొంగతనాలు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం

**విశాలభారతి న్యూస్ బాన్సువాడ :** కామారెడ్డి బస్టాండ్ ఆవరణలో శుక్రవారం ప్రయాణికులకు దొంగతనాలు, సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాలు, షీ టీమ్స్, రోడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ఏం రాజేష్ చంద్ర ఐపీఎస్ కామారెడ్డి జిల్లా సూపరింటెంట్ ఆఫ్ పోలీస్ ఆదేశాల మేరకు, కామారెడ్డి జిల్లా పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో ప్రయాణ సమయంలో దొంగతనాల నుంచి ఎలా జాగ్రత్తలు తీసుకోవాలి, సైబర్ నేరాల బారిన పడకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. సైబర్ నేరాల కోసం టోల్ ఫ్రీ నంబర్ 1930, షీ టీమ్స్ సహాయం కోసం 8712686094, అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 కు కాల్ చేయాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణలో డ్రంక్ అండ్ డ్రైవ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్ ప్రమాదాలపై హెచ్చరించారు. మాదక ద్రవ్యాలు, గంజాయి, డ్రగ్స్ సేవించడం వల్ల యువత పెడదారి పడుతున్నారని, మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలు, లైంగిక నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సోషల్ మీడియా అయిన యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ వంటివి ఉపయోగించే సమయంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు.పోలీస్ కళాబృందం ఇన్‌చార్జి హెడ్ కానిస్టేబుల్ రామంచ తిరుపతి, యు.శేషారావు, పీసీలు ప్రభాకర్, సాయిలు పాటలు, మాటల రూపంలో ప్రయాణికులకు సులభంగా అర్థమయ్యేలా సందేశాలు అందించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా షీ టీమ్స్ పీసీ భూమయ్య, బ్లూ కోట్స్ పీసీలు శంకర్, శేఖర్ పాల్గొన్నారు.





## సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ధన్‌పాల్

**ఆధ్యాత్మిక చైతన్యంతోనే సమాజానికి మేలు: ఎమ్మెల్యే**

**విశాలభారతి ఇందూరు:** స్కంద షష్టి మహా పర్వదినాన్ని పురస్కరించుకొని ఇందూరు నగరంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో వెలసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానంలో స్వామివారి కళ్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధల మధ్య అత్యంత వైభవోపేతంగా జరిగింది. ఈ వేడుకలకు ఇందూరు అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ స్కంద షష్టి వంటి పవిత్ర పర్వదినాలు సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించడమే కాకుండా, ప్రజల మధ్య శాంతి, ఐక్యతను ప్రోత్సహిస్తాయని పేర్కొన్నారు. సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలంతా సుఖసంతోషాలతో ఆయురారోగ్య ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం వల్ల భావితరాలకు మన సంస్కృతి, సంప్రదాయాలు అందుతాయని తెలిపారు. అనంతరం దేవాలయంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నాగోల్ల లక్ష్మీనారాయణ, మాజీ కార్పొరేటర్ ప్రభాకర్, నాయకులు మఠం పవన్, మరావర్ కృష్ణ, ఆలయ కమిటీ సభ్యులు, హౌసింగ్ బోర్డు కాలనీ వాసులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని కళ్యాణ మహోత్సవాన్ని విజయవంతం చేశారు.

# వందేళ్ల సుదీర్ఘ పోరాటం సీపీఐది



**ఏలూరు జిల్లా జాయింట్ సెక్రటరీ బండి వెంకటేశ్వర్లు**

**విశాలభారతి / కుక్కునూరు :** వందేళ్లు సుదీర్ఘమైన పోరాటాలు చేసిన ఘనత కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా దేనని, స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ప్రధాన ప్రతిపక్షంగా పార్లమెంటులో పనిచేసిన చరిత్ర ఒక్క సీపీఐకి మాత్రమే దక్కిందని సీపీఐ ఏలూరు జిల్లా జాయింట్ సెక్రటరీ బండి. వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. శుక్రవారం కుక్కునూరు మండల వ్యాప్తంగా ఆ పార్టీ వందేళ్ల శత జయంతి వేడుకలను కుక్కునూరు మండల కమిటీ అధ్యర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత సీతారామనగరంలో బండి పార్టీ జెండా ఊపి బైక్ ర్యాలీ నిర్వహించారు. సుమారు 40 కిలో మీటర్ల మేర బైక్ ర్యాలీ కొనసాగింది. ర్యాలీకి భారీ సంఖ్యలో సీపీఐ శ్రేణులు కదిలివచ్చారు. అనంతరం కుక్కునూరు మండల కేంద్రంలో పార్టీ కార్యాలయంలో జెండా ఆవిష్కరించి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా బండి మాట్లాడారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ,కార్మిక సమస్యల పరిష్కారంలో సీపీఐ అనేక పోరాటాలు చేసిందని తెలిపారు. నైజాంకు వ్యతిరేకంగా ,వెట్టిచాకిరి, దోపిడీ నుంచి విముక్తి కోసం సీపీఐ దండయాత్ర చేసిందని ఆయన అన్నారు. సీపీఐ నాయకత్వంలో మహత్తర రైతాంగ సాయుధ పోరాటం జరిగిందని తెలిపారు. కాగా వందేళ్ల పండుగ ఉత్సవాలు కుక్కునూరు మండల సీపీఐ శ్రేణుల్లో కొత్త జోష్ నింపాయి. కాగా పార్టీ సీనియర్ కుక్కునూరు నాయకులు ఐతా.శంకరయ్య విగ్రహ స్థూపానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ డానే, కుక్కునూరు కార్యదర్శి కొన్నె. లక్ష్మయ్య, మైసాక్షి.వెంకటాచారి, కురాకుల. బాబురావు, వరసా. పాపారావు, పల్లెల. భిక్షం, సోడే.నాగేష్, ఏకు. సోమరాజు, మడకం. నవీన్, సోడే.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# దోపిడీరహిత సమాజ నిర్మాణమే సీపీఐ లక్ష్యం

- **ఘనంగా సీపీఐ 101వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**
- **వివిఎస్. బోస్, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు**



**నాచారం, విశాలభారతి:** భారత కమ్యూనిస్టు ఉద్యమ చరిత్ర, అమూల్యమైన త్యాగాలు, వర్ణనాతీత మైన సమరశీల పోరాటాలు ఉద్యమాలతో నిండిన మహోన్నతమైన చరిత్ర సీపీఐ అది అని భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వివిఎస్. బోస్ పిలుపునిచ్చారు.సీపీఐ 101వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సీపీఐ మల్లాపూర్ డివిజన్ సమితి ఆధ్వర్యంలో మల్లాపూర్ ఎలిఫెంటా సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన ఎర్రజెండాను సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు జీ. దామోదర్ రెడ్డి ఎగురవేశారుఅనంతరం మహిళ కార్యకర్తలు కేక్ ను కట్ చేసి నినాదాలు చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వివిఎస్ బోస్ మాట్లాడుతూ వందేళ్ల ఘనమైన చరిత్రతో శత వార్షికోత్సవాలను సీపీఐ సముపార్జన చేసిందని కొనియాడారు. కమ్యూనిస్టు ఉద్యమ చరిత్ర నేటి, భావితరాలకు లెనినిజం, మార్క్సిజం సిద్ధాంతం అధ్యయనం ఆచరణ, వీరోచిత పోరాటాలు ఉవ్వెత్తున ఎగసిపడిన ఉద్యమాలు అపార మైన త్యాగాలు అనుభవాలు, ప్రజల ఆశాకిరణంగా ఎదుగుదల సంక్షోభాల ఆటుపోట్లు విజయాలు పరాజయాలు, దేదీప్యమానంగా ప్రకాశిస్తూ ఉత్తేజాన్ని నింపడం డీలాపడడం, పెరగడం తగ్గడం, ఉద్యమం ఎత్తుపల్లాలు, కమ్యూనిస్టు నైతికతను బోధించే వర్గపోరాటల చరిత్ర అని అన్నారు. సమాజ మార్పు కోసం ఉద్యమించే ఉద్యమకారులకు సీపీఐ మార్గదర్శకంగా నిలిచిందన్నారు. బ్రిటీష్ సామ్రాజ్యవాదుల వలస పాలనపై కన్నెర్రజేస్తూ, దోపిడీరహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా, ఎర్రజెండాను సమున్నతంగా ఎగరేస్తూ, ఆవిర్భవించిన పార్టీ సీపీఐ అని అన్నారు. కానీ నేడు కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం రాచరికపు విధానాలను అవలంభిస్తుందన్నారు. రాజ్యాంగంను మార్చి మనువాద భావజాలాన్ని దేశంపై రుద్దడానికి ప్రయత్నం చేస్తుందన్నారు.దేశంలోని ప్రజలందరినీ కులాలు, మతాలకు అతీతంగా సంఘటిత పర్చడానికి సీపీఐ అహర్నిశలు ప్రజలవైపు నిలుస్తుందన్నారు. అందుకే దేశంలో ప్రత్యామ్నాయం దిశగా సీపీఐ అడుగులు వేస్తున్నామన్నారు.సమ సమాజ స్థాపన,సోషలిజం స్థాపనే సీపీఐ లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ ఉప్పల్ మండల కార్యదర్శి టి. సత్య ప్రసాద్, ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె. ధర్మేంద్ర, సీపీఐ ఉప్పల్ నియోజకవర్గ సమితి కార్యవర్గ సభ్యులు నారా నర్సింహా, లక్ష్మీ నారాయణ, నర్సింహా రావు, భిక్షపతి, కృపాకర్, నర్సింగరావు, ఏఐవైఎఫ్,ఏఐఎస్ఎఫ్ నేతలు గిరిబాబు, స్వప్న, నర్మద, మహేష్,అజీమ్ పాషా, సమీర్, భరత్, క్రిష్, ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

- **అపురూప కలయికతో మళ్ళీ ఒక రోజు**
- **1986-87 సంవత్సరాల బ్యాచ్**



**కురవి, విశాలభారతి:** కురవి మండలంలోని శుక్రవారం జడ్పీహెచ్ఎస్ నందు 1986 87 సంవత్సరాల నాటి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆనాటి పాఠలు బోధించిన చెప్పిన గురువులు వారి అనుభవాలు మాటలు ద్వారా మళ్లీ విద్యార్థులకు బోధించినారు. ఈరోజు కలుసుకున్న ఆనాటి విద్యా బోధనలు చెప్పిన గురువులకు శాలువాతో ఘన సన్మానం చేసి విద్యార్థులు గురువులకు కృతజ్ఞతలు తెలిపినారు. ఈ సందర్భంగా గురువులు సత్యనారాయణ, జలజ, దుర్గప్రసాద్ లు మాట్లాడుతూ... 35 సంవత్సరాలు పాఠాలు చెప్పిన విద్యార్థులను కలుసుకోవడం మాకు చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని సంతోషంగా విద్యార్థులతో గడపడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని అన్నారు. విద్యార్థులు గురువులను మళ్లీ కలుసుకోవడం పూర్వజన్మ సుకృతమని అన్నారు. ఈ కార్యక్రమంలో దోర్నం వెంకన్న, దైద సుధాకర్, బుడమ రవి, ఇరుగు వీరభద్రం, చిన్నం శీను, సుకన్య, రమాదేవి, కొదుమూరి నాగమణి, మిరియాల శ్రీనువాస్,గుమ్మల్ల శేఖర్, ఎం.డి రిజ్వాన, చిన్నెలి కృష్ణ, జపాలా సుజాత, ఎస్. కే.అజీమ్ 1986 87 బ్యాచ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్దే నా లక్ష్యం

**తంగేళ్ల వెంకటేశం మందోళ్లగూడెం గ్రామ సర్పంచ్**




**చౌటుప్పల్, విశాలభారతి:** మండలంలోని మందోళ్లగూడెం గ్రామ సర్పంచుగా ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటానని ఆ గ్రామ సర్పంచ్ తంగేళ్ల వెంకటేశం అన్నారు.నిరంతరం ప్రజ పక్షమే తన ఆశయమని అన్నారు.అంబేద్కర్ ఇచ్చిన రాజ్యాంగ ఫలాల ఫలితంగానే నేడు సర్పంచ్ పదవి లభించిందని,భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చూపిన బాటలో పయనిస్తూ వారు చేసిన అభివృద్ధిని కొనసాగిస్తానని అన్నారు.తన హయాంలో మందోళ్లగూడెం పంచాయతీని జిల్లాలో ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని తెలిపారు. పార్టీలకు అతీతంగా ప్రభుత్వం నుండి వచ్చిన ప్రతి పథకంను అర్హులైన వారికి అందించడమే నా ప్రధాన ధ్యేయమని అన్నారు.నాపై నమ్మకం ఉంచి అవకాశం ఇచ్చిన గ్రామ ప్రజలకు,వార్డు సభ్యులకు హృదయపూర్వక కృతజ్ఞతలు. మందోళ్లగూడెం గ్రామ అభివృద్ధి,ప్రజా సమస్యల పరిష్కారం, పారదర్శక పాలన కోసం నిరంతరం కృషి చేస్తాను.గ్రామపంచాయతీకి మంచి పేరు తీసుకొచ్చేలా,ఉప సర్పంచ్,వార్డ్ నెంబర్ల తో కలిసి సమన్వయంతో పని చేస్తాను అని తెలిపారు.గ్రామంలో మౌలిక సదుపాయాలు,పారిశుధ్యం,త్రాగు నీరు,రోడ్లు,సంక్షేమ పథకాల అమలు,ప్రజలకు న్యాయం అందే విధంగా తన సేవలు ఉంటాయని హామీ ఇచ్చారు.ఈ ఎన్నిక మందోళ్లగూడెం గ్రామంలో ప్రజాస్వామ్య విలువలకు నిదర్శనంగా నిలిచిందని గ్రామ పెద్దలు ప్రజలు,యువకులు అభిప్రాయపడ్డారు అని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్‌గా అనురాగ్ జయంతి

- **హాజరైన జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్**



**రాజేంద్రనగర్, విశాలభారతి:** రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ గా అనురాగ్ జయంతి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. నూతనంగా ఏర్పాటు చేసిన రాజేంద్రనగర్ జోనల్ కార్యాలయాన్ని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్. వి.కర్ణన్ ప్రారంభించారు. అనంతరం ఆయన సమక్షంలో జోనల్ కమిషనర్ గా అనురాగ్ జయంతి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషనర్ ఆయనకు బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇదిలా ఉండగా నూతనంగా ఏర్పాటు చేసిన రాజేంద్రనగర్ జోన్ లో అత్తాపూర్, రాజేంద్రనగర్, బహదూర్ పురా, ఫలక్ నూమ, చంద్రాయణ్ గుట్ట, జంగమ్మెట్ సర్కిల్ కార్యాలయాలను విలీనం చేశారు. ఈ కార్యక్రమంలో డిసి సురేందర్ రెడ్డి, ఎస్ఈ నరేందర్ గౌడ్, కార్యాలయ ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వేం నరేందర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన చిలుక మధుసూదన్ రెడ్డి



విశాలభారతి, అబ్దుల్లాపూర్ మెట్: తెలంగాణ రాష్ట్ర ప్రధాన సలహాదారు వేం నరేందర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఉదయం గచ్చిబౌలిలోని ఆయన నివాసంలో గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు కూడా హాజరై వేం నరేందర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## శంషాబాద్ జోనల్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన చంద్రకళ



**రాజేంద్రనగర్, విశాలభారతి:** శంషాబాద్ జోనల్ కమిషనర్ గా కె. చంద్రకళ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఆమె ఇప్పటివరకు చేవెళ్ల ఆర్డీవోగా బాధ్యతలు నిర్వహించారు. శంషాబాద్ ను జిహెచ్ఎంసి జోన్ గా ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. అనంతరం ఆమెను జోనల్ కమిషనర్ గా సర్కారు నిర్ణయించింది. ఈ నేపథ్యంలో శంషాబాద్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఆమె తన ఆఫీసును రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జోనల్ కమిషనర్ చంద్రకళ మాట్లాడుతూ.. ప్రభుత్వం అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ డిప్యూటీ కమిషనర్ సుమన్ రావు, కార్యాలయ సిబ్బంది శ్రావణి, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి కృషివలన కొత్త జోన్లు

- **ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**



**రాజేంద్రనగర్, విశాలభారతి:** ముఖ్యమంత్రి ఆశీస్సులతో, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నిరంతరం చేస్తున్న కృషి ఫలించింది. నియోజకవర్గ ప్రజల సౌకర్యార్థం మరియు పరిపాలనా వికేంద్రీకరణ లక్ష్యంగా ఆయన ప్రతిపాదించిన రాజేంద్రనగర్ మరియు శంషాబాద్ కొత్త జోన్ల ఏర్పాటు ప్రక్రియ విజయవంతంగా పూర్తయినట్లు ఆయన వెల్లడించారు. ముఖ్యమంత్రి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ ప్రజల చెంతకు పాలనను చేర్చాలనే లక్ష్యంతో మేము చేసిన విన్నపాన్ని మన్నించి, రాజేంద్రనగర్ మరియు శంషాబాద్ ప్రాంతాలను ప్రత్యేక జోన్లుగా ప్రకటించిన గౌరవ ముఖ్యమంత్రికి హృదయపూర్వక ధన్యవాదాలు" తెలిపారు. గత కొంతకాలంగా ఈ జోన్ల ఏర్పాటు కోసం ఎమ్మెల్యే ప్రభుత్వంతో నిరంతరం సంప్రదింపులు జరిపారు. పరిపాలనలో వేగం ఏర్పడుతుంది,కొత్త జోన్ల ఏర్పాటుతో పౌర సేవలు మరింత వేగంగా, పారదర్శకంగా ప్రజలకు అందుతాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అభివృద్ధి పథంలో రాజేంద్రనగర్ శంషాబాద్ మరియు రాజేంద్రనగర్ ప్రాంతాలు శరవేగంగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో, ఈ కొత్త జోన్లు మౌలిక సదుపాయాల మెరుగుదలకు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. అనుకున్నది సాధించి, నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ని ఈ సందర్భంగా స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు అభినందించారు.

## రేవంత్ రెడ్డి క్షమాపణలు చెప్పాలి

- **వద్లకోండ వినయ్**
- **బిఆర్ఎస్ నియోజకవర్గ సోషల్ మీడియా ఇంచార్జీ**



**దేవరుప్పుల, విశాలభారతి:** బిఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పైన మరియు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) పైన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోని బహిరంగ క్షమాపణ చెప్పాలని పాలకుర్తి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జీ వద్లకోండ వినయ్ డిమాండు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక గౌరవ ప్రధమైన సిఎం పదవిలో ఉండి కేసీఆర్, కేటీఆర్ గారిపై తన నోటికి వచ్చినట్లు దిగజారుడు మాటలు మాట్లాడం సిగ్గు చేటు ఉందన్నారు. నీ మర్యాద, నీ భాషకు తెలంగాణ ప్రజలు ఇలాంటి వ్యక్తా మన రాష్ట్రానికి ముఖ్యమంత్రి అని సిగ్గుపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. జడ్పిటిసి, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, ఎంపీగా గెలిచిన నీకు పాలనలో ఎంత పట్టు ఉందో గత రెండు ఏండ్ల కాలంలో తెలంగాణ రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని చూస్తేనే తెలుస్తుంది. నీ దొంగ ముచ్చట్లు, కల్లబొల్లి మాటలు నమ్మలేని కొడంగల్ ప్రజలు ఎమ్మెల్యేగా ఒడిగొట్టింది నిజం కదా, తెలంగాణ ప్రజలపై ఎంతో ప్రేమ ఉన్నట్లు ఆడుతున్న నాటకాలను ప్రజలందరు గమనిస్తున్నారు. ఇప్పటికైనా మా నాయకుల మీద చేసే వ్యాఖ్యలపై దృష్టి తీసేసి, తెలంగాణలో పాలన మీద దృష్టి పెట్టండి. మీ నోటికి ఎంత వస్తే అంత మాట్లాడుతాం అంటే మిమ్మల్ని గద్దె దింపేవరకు ఊరుకునేది లేదని అన్నారు. మా నాయకులు కేసీఆర్, కేటీఆర్ గారికి రేవంత్ రెడ్డి క్షమాపణలు చెప్పకుంటే బిఆర్ఎస్ యువజన విభాగం, సోషల్ మీడియా విభాగం ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించడం జరుగింది.

## రోడ్లపై పారుతున్న మంచినీరు

- **పాలకవర్గం లేకపోవడంతో పట్టించుకోని అధికారులు**
- **నెలరోజులుగా నీరువృథాగా పోతున్నా నిర్లక్ష్యం**



**మేడిపల్లి, విశాలభారతి:** ఓవైపు మంచినీరు దొరకక ప్రజలు ఇబ్బందులు పడుతుండగా.. మరోవైపు పైపులైన్ లీకేజీతో రోడ్లపై వృథాగా పోతున్నాయి. తాగునీరు అందడం లేదని పలు కాలనీవాసులు గగ్గోలు పెడుతున్నా.. రోడ్లపై నీరు ఏరులై పారుతోందని బాధపడుతున్నా అధికారులకు మాత్రం ఇవేమీ పట్టవు.. ప్రజా సమస్యలపై వారికి పట్టింపులేదన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. ఇక పాలకవర్గం లేకపోవడంతో మమ్మల్ని అడిగే వారేలేరనే ధీమలో ఇష్టారాజ్యంగా ప్రవర్తిస్తున్నారు. పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 6వ డివిజన్ కృష్ణసాయినగర్ కాలనీలోని రోడ్డు నెంబర్ 3, రోడ్డు నెంబర్ 6లలో దాదాపు నెల రోజులకు పైగా రోడ్డుపై పైపులైన్ లీకేజీతో తాగునీరు వృథాగా పోతోంది. ఈ సమస్యను పరిష్కరించాలని అధికారులకు చెబుతున్నా చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. నీరు వృథాగా పోతుండడం చూసి ఇక్కడి రోడ్డుపై వెళ్లే వారే ఆశ్చర్యపోతున్నారు తప్ప అధికార యంత్రాంగం మాత్రం స్పందించడంలేదు. అయితే ఎస్ ఎన్‌డీపీ పనుల కారణంగా వాహనదారులు ఇక్కడి నుంచే వెళ్తున్నారు. అయినా ఇబ్బందులు పడుతూనే వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. వాహనాలు వెళుతుండడం కారణంగానే పనులు చేయలేకపోతున్నామని గతంలో అధికార యంత్రాంగం చెప్పింది. అంటే రోడ్డుపై ఎంత నీరు పోయినా ఫర్వాలేదనే రీతిలో అధికారులు ప్రవర్తిస్తున్నట్లు పలువురు కాలనీవాసులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ట్రాఫిక్ లేకపోయినా కూడా మరమ్మతు పనులు చేయడం లేదంటే అధికారుల నిర్లక్ష్యం ఎంత ఉందో స్పష్టమవుతోందని పేర్కొంటున్నారు. పాలకవర్గం లేకపోవడంతో అధికారులు ఇష్టారాజ్యంగా ప్రవర్తిస్తున్నారని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు వెంటనే స్పందించాలని, పైపులైన్ లీకేజీ లేకుండా నియంత్రించాలని వారు కోరుతున్నారు.

## వైన్స్‌లో వాటా ఇస్తావా..?

**విశాలభారతి మహబూబ్‌నగర్:** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో మద్యం షాపుల వద్ద పల్లి బఠానీలు అమ్మే దందా కోసం పర్మిట్ రూములను బంద్ చేసిన ఘటన మరువకముందే.. దేవరకద్ర నియోజకవర్గంలో ఏ కంగా ఎమ్మెల్యే పేరు చెప్పి వైన్‌షాపుల్లోనూ వాటా ఇవ్వాలని దౌర్జన్యం చేస్తున్న ఘటన వెలుగులోకి వచ్చింది. గత వారం రోజులుగా ఆ నియోజకవర్గంలోని కొన్ని మండలాల్లో కాంగ్రెస్ మండల నేతలు పర్మిట్ రూము లకు తాళాలు వేయించినట్లు ఆరోపణలు వినిపి స్తున్నాయి.

## నూతన బోరుని ప్రారంభించిన నారాయణ రాజేంద్రకుమార్

- **కాంగ్రెస్ పార్టీ ఉపసర్పంచ్ ఎర్ర నాగేశ్వరరావు**



**కురవి, విశాలభారతి:** కొంతకాలంగా కురవి మేజర్ గ్రామపంచాయతీ 9వ,వార్డులో నిరుపయోగంగా ఉన్న బోరును సొంత ఖర్చులతో రిపేర్ చేయించిన ఉప సర్పంచ్ ఎర్ర నాగేశ్వరరావు శుక్రవారం మేజర్ గ్రామపంచాయతీలో 9 వ, వార్డు లోని కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు నారాయణ రాజేందర్ కుమార్, కాంగ్రెస్ పార్టీ ఉప సర్పంచ్ ఎర్ర నాగేశ్వరరావు చేతుల మీదుగా కొబ్బరికాయ కొట్టి పునః ప్రారంభం చేశారు. రాబోయే రోజులు వేసవికాలం దృష్టిలో పెట్టుకొని గ్రామ ప్రజలు నీటి సరఫరకు ఇబ్బందులు ఉండొద్దని స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇచ్చిన హామీ ని తొమ్మిది రోజుల్లో వార్డు ప్రజలకు నీటి కొరత లేకుండా బోరును అందుబాటులో అందించిన గ్రామ ఉపసర్పంచ్ కి వార్డు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేసినారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వార్డ్ సభ్యులు బాజే వీరభద్రం,కొంపెల్లి రమాదేవి లక్ష్మినారాయణ,బోడ భారతి శ్రీను, బుక్క నాగరాజు,బాదే శ్రీను, సంగెం నాగరాజు, తోడుసు ఉమేష్, కూరపాటి అశోక్, బుక్క ప్రసాద్, అనుబత్తుల మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట నెరవేర్చిన సర్పంచ్

- **దారి కోసం 15 లక్షల విలువ గల భూమి విరాళం**



**కురవి, విశాలభారతి:** మహబూబాబాద్ జిల్లా కురవి మండలంలోని లింగ్యతండ (కే) నూతన గ్రామపంచాయతీ సర్పంచ్ గా బాధవత్ కాంతి వెంకన్న, ఉపసర్పంచ్ లవుడ్యా అనిత సుమన్ లు స్థానిక సంస్థ ఎన్నికల్లో తండావాసులు ఆశీస్సులతో హోరాహోరీగా జరిగిన ఎన్నికలలో లింగ్య తండ గ్రామ పంచాయతీ సర్పంచ్ గెలిచి పీఠాన్ని దక్కించుకున్నారు. తండా అభివృద్ధికి వార్డ్ నెంబర్లు బాదావత్ వెంకన్న, బానోతు సునీత, ఇస్లావత్ వెంకన్న, బాదావత్ భారతి, బాదావత్ జగతీయ, బానోత్ సంతోషి సహకారంతో తండ అభివృద్ధికి పాటు పడతామని సర్పంచ్ కాంతి వెంకన్న, ఉప సర్పంచ్ అనిత సుమన్ అన్నారు.సిసి రోడ్లు,సైడ్ డ్రైనేజీ వీధిలైట్లు ఆగిన పనులను పూర్తి చేస్తామన్నారు. ఎన్నో సంవత్సరాలుగా తండావాసులు నడవడానికి దారి లేక ఇబ్బందులు పడుతున్న తరుణంలో సర్పంచిగా గెలిపిస్తే తన స్థలం భూమిని తండవాసులకు నడిచే విధంగా దారిస్తానని హామీ ఇచ్చారు. ఎలక్షన్లో హామీలు ఎంతోమంది ఇస్తారు కానీ సర్పంచి మాట ఇచ్చి తండవాసుల మన్యాలను పొందుతున్న కాంతి వెంకన్న 15 లక్షల విలువగల సొంత భూమి తండావాసులు నడిచే విధంగా 10 ఫీట్ల వెడల్పు రోడ్డు దారి ఇవ్వడం జరిగింది. గ్రామపంచాయతీ తండావాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. హామీ ఇచ్చిందు నెరవేర్చి చూపించిన సర్పంచ్ క్రాంతి వెంకన్న కు తండవాసులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా శ్రీ త్రిదండి రామచంద్ర రామానుజ జీయర్ స్వామి కి ఘన స్వాగతం



**చండూర్, విశాలభారతి:** చండూరు మున్సిపల్ కేంద్రంలో శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయానికి ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా శుక్రవారం భాష్యకార సిద్ధాంత పీఠాధిపతులు అనంత భూషిత శ్రీ త్రిదండి రామచంద్ర రామానుజ జీయర్ స్వామి లు విచ్చేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు కందాల కృష్ణమాచార్యులు, శ్రీనివాసాచార్యులు, చక్రాచార్యులు, శ్రీమన్నారాయణ చార్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. చండూరు శ్రీ వెంకటేశ్వర స్వామి భజన బృందం, శ్రీ ఆంజనేయ స్వామి భజన బృందం శ్రీరామ నామ సంకీర్తనలతో మేళతాళాలతో ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భద్రాచల శ్రీ రామాలయం మూలవిరాట్ మాదిరిగానే చండూరు శ్రీ సీతారామాలయం మూలవిరాట్‌కు రావడం, 300 సంవత్సరాల చరిత్ర కలిగిన సీతారామస్వామిని సందర్శించడం నా అదృష్టంగా భావిస్తున్నానని, భక్తులకు భగవద్భాషణలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చండూరు పుర ప్రముఖులు, భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లకు శంకుస్థాపన

- **సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పులి వెంకటేశ్వర్లు**



**కోదాడ, విశాలభారతి:** కోదాడ మండలం గుడిబండ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ళు వహేద భర్త హుస్సేన్ స్లాబ్ శంకుస్థాపన లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు తూమాటి నాగిరెడ్డి పాక్స్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస రెడ్డి , పులి వెంకటేశ్వర్లు మాజీ సర్పంచ్ పులి శ్రీను ,3 వ వార్డ్ మెంబర్ రమాదేవి ఖాజా మేస్త్రి , బాహుద్దీన్ సలీం , పరిమి శ్రీను శబ్బీర్ , నయీమ్, సొందు డ్రైవర్ జానీ తదితరులు పాల్గొని ఇట్టి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మరియు కోదాడ శాసనసభ్యురాలు పద్మావతి రెడ్డి . ఎల్లపుడు పేద ప్రజలకు అండగా ఉంటుందని సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పులి వెంకటేశ్వర్లు తెలిపారు ఇట్టి కార్యక్రమలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే యశస్విని ,ఝాన్సీరెడ్డిలను కలిసినవార్డు సభ్యురాలు



**దేవరుప్పుల, విశాలభారతి:** స్థానిక సంస్థల ఎన్నికలలో దేవరుప్పుల మండలకేంద్రంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన వార్డు సభ్యురాలుగా ఎన్నికైన వేల్పుల అలేఖ్యఉమేష్ లు పాలకుర్తి మండలకేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డిని, టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమండ్ల ఝాన్సీరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వేల్పుల అలేఖ్యఉమేష్‌ను ఎమ్మెల్యే యశస్విని, ఝాన్సీరెడ్డి అభినందించి శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో విజయ డైరీ జనగామ జిల్లా చైర్మన్ కాసారపు ధర్మారెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తోటకూరి పాండుకృష్ణ, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఉప్పుల ఉప్పలయ్య, మండల నాయకులు రెడ్డి రాజుల రమేష్,జక్కుల గంగరాజు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## వికారాబాద్ న్యాయమూర్తిగా మాయ బ్రాహ్మ నరసింహ



**సికింద్రాబాద్, విశాలభారతి:** మయబ్రహ్మ నరసింహ ని వికారాబాద్ న్యాయమూర్తిగా నియమితులైన శుభ సందర్భంగా వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవి ప్రసాద్ గౌడ్,నాయకులు అజయ్ కుమార్, వేణుగోపాల చారి, బాబు, శ్రీను, శ్రీహరి తదితరులు ఉన్నారు.

# సంక్రాంతి బరిలో రైతు( భ) రోసా

- రబీ పోయింది ఖరీఫ్ వచ్చింది!.... రైతు పంట మొంథా దొబ్బింది
- యాసంగి పంటకు ఎప్పుడు రైతులకు భరోసా!.... భరోసా కోసం రోస తీస్తున్న రైతులు!
- జనవరి రెండో వారంలో రైతు భరోసా వస్తే పైసలన్నీ పండగ కే ఖర్చు!.... గత ప్రభుత్వంలో డిసెంబర్ 31కు రైతుల అకౌంట్లో డబ్బులు పడేవి డిసెంబర్ 31 నైట్ ఖాతా ఖతం
- సాటిలైట్ మెసేజ్ ద్వారా రైతుల పంట డేటా సిద్ధం! అప్పడే రైతుల అకౌంట్‌లోకి డబ్బులు

**కోదాడ,విశాలభారతి:** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతుల కోసం ప్రవేశపెట్టిన రైతు భరోసా పథకం రైతు ఆదరణ పొందింది. సంవత్సరానికి( రూ.12000) ఎకరానికి రైతుల పెట్టుబడి కోసం అనే ప్రభుత్వం ఇస్తుంది. ఖరీఫ్ పంట పెట్టుబడికి రైతు భరోసా రైతులకు సంక్రాంతి సందర్భంగా విడుదల చేయాలని ప్రభుత్వం భావిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే రైతుల యొక్క డేటా అంతా కూడా సాటిలైట్ ఇమేజ్ ద్వారా సేకరించింది. జనవరి రెండో వారం నాటికి ఈ ప్రక్రియ పూర్తి చేయనుంది. పంటలు సాగు చేయని భూములు రైతు భరోసాని మినహాయించి, వ్యవసాయ సేద్యపు భూములకు భరోసా అందియ్యనున్నారు అని కొందరు అభిప్రాయపడుతున్నారు. ఈ అసెంబ్లీ సమావేశాలలో దీనిపై స్పష్టత రానుంది. ఇంతవరకు రైతు భరోసా పడవ పోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మొంత తుఫాన్ ప్రభావానికి పంటలు తీవ్రంగా నష్టపోయారు. రైతు భరోసా వస్తే చేదోడుగా ఉంటుందని రైతులు రైతు భరోసా కోసం ఎదురుచూస్తున్నారు.




## అక్రిడేషన్ల జీవో 252ను నిరసిస్తూ ధర్నా

- ఈనెల 27న మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా
- కూకట్పల్లి నుంచి జర్నలిస్టులందరూ తరలి రావాలి

**కూకట్పల్లి, విశాలభారతి:** జర్నలిస్టులను విభజించి పాలించేలా తీసుకువచ్చిన జీవో 252 ను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ టీయూడబ్ల్యూజే (143) ఆధ్వర్యంలో 27న చేపట్టనున్న కలెక్టరేట్ల ముందు ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కూకట్పల్లి ప్రెస్ క్లబ్ (టీయూడబ్ల్యూజే 143) అధ్యక్షులు నిమ్మల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కోహెర్ నాగరాజు యాదవ్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్కే దయాసాగర్ లు పిలుపునిచ్చారు. ప్రభుత్వం గత రెండు సంవత్సరాలుగా అగ్రిడేషన్ కార్డులు ఇవ్వకుండా నాన్చుతూ ఇప్పుడు సవరణ పేరుతో అక్రిడేషన్ జర్నలిస్టులు ,మీడియా జర్నలిస్టులంటూ విభజిస్తూ జీవో జారీ చేయడం దారుణమని పేర్కొన్నారు. గతంలో మాదిరిగానే జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తాజాగా జారీ చేసిన జీవో వల్ల చాలామంది జర్నలిస్టులు అక్రిడేషన్ కార్డులను పొందలేని పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కావున టియుడబ్ల్యూజే 143 వ్యవస్థాపక అధ్యక్షులు అల్లం నారాయణ ప్రధాన కార్యదర్శి ఆస్కాన్ మారుతి సాగర్ లు ఇచ్చిన పిలుపుమేరకు మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు తలపెట్టిన ధర్నా కార్యక్రమానికి కూకట్పల్లి జర్నలిస్టులు అందరూ పెద్ద సంఖ్యలో తరలిరావాలని వారు కోరారు.

## మహనీయుల ఆశయాలు స్ఫూర్తిదాయకం

**ఆందోజు రవీంద్ర చారి, ముత్యల యాది రెడ్డి**



**విశాలభారతి, అబ్దుల్లాపూర్ మెట్ :** అబ్దుల్లాపూర్ మెట్ మండల సమితి ఆధ్వర్యంలో శతజయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ పార్టీ రాష్ట్ర కౌన్సిలర్ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి, ముత్యల యాది రెడ్డిలు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆందోజు రవీంద్ర చారి మాట్లాడుతూ.. మహనీయుల త్యాగాలు, ఆశయాలు నేటి సమాజానికి మార్గదర్శకమని అన్నారు. సామాజిక న్యాయం, సమానత్వం కోసం వారు చేసిన పోరాటాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తినివ్వాలని పేర్కొన్నారు. యువత మహనీయుల ఆలోచనలను ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అలాగే ముత్యల యాది రెడ్డి మాట్లాడుతూ.. శతజయంతి ఉత్సవాలు నిర్వహించడం ద్వారా మహనీయుల సేవలను ప్రజలకు గుర్తుచేయడమే ముఖ్య ఉద్దేశమన్నారు. ప్రజాస్వామ్య విలువలు, ప్రజల హక్కుల పరిరక్షణలో సిపిఐ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. సామాన్యుల సమస్యల పరిష్కారానికి సంఘటిత పోరాటం అవసరమని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ అబ్దుల్లాపూర్ మెట్ మండల కార్యదర్శి అజ్మీరా హరిసింగ్ నాయక్, మాజీ కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్‌తో పాటు పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

## మాంజ తెగి మెడకు 19 కుట్లు



**కీసర,విశాల భారతి :** కీసర మల్లికార్జున నగర్ కాలనీలో శుక్రవారం పినింటి జెష్వంత్ రెడ్డి మెడకు మాంజా చుట్టుకొని గొంతు లోపలికి తెగింది.సాయంత్రం సుధాకర్ రెడ్డి తనయుడు జాష్వంత్ రెడ్డి కీసర ఎస్సీ కలని పక్కకు ఉన్న తన వ్యవసాయ పొలం వద్దు బైక్ పై వెళ్తున్న సమయంలో గాలిపటం మాంజ మెడకు తగిలి లోతైన గాయం అయింది.ఒక్కసారిగా బైక్ పై నుండి కింద పడిపోయిన జెష్వంత్ రెడ్డి.విషయం గమనించిన స్థానికులు వెంటనే జెష్వంత్ రెడ్డిని స్థానిక నితిన్ హాస్పిటల్ కి చికిత్స నిమిత్తం తరలించారు.ప్రస్తుతం కీసర నితిన్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న జశ్వంత్ రెడ్డి.నితిన్ హాస్పటల్ వైద్యులు జెష్వంత్ రెడ్డికి మెరుగైన చికిత్స అందించి మెడకు సుమారు 19 కుట్లు వేయడం జరిగింది.కీసరలో దుకాణదారులు దొంగ చాటుగా మాంజా విక్రయిస్తున్నారు కావున వాహనంపై వెళ్తున్న ప్రజలకు మళ్లీ ఇలాంటి ప్రమాదాలు జరగకుండా చూడాలి అని కీసర పోలీసులను కోరుతున్న ప్రజలు.విషయం తెలుసుకున్న కీసర సి ఐ ఆర్కేపల్లి ఆంజనేయులు మండలంలో ఎవరైన దొంగ చాటున నిషేధిత మాంజ అమ్మితే చట్టపరమైన చర్యలు తీసుకుంటాము అని అన్నారు.పినింటి సుధాకర్ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నాం అని తెలిపిన కీసర పోలీసులు.

## ఉచిత పథకాలు దుర్వినియోగానికి గురవుతున్నాయి

- బొంగు వెంకటేష్ గౌడ్



**విశాలభారతి, హైదరాబాద్:** తెలంగాణ రాష్టంలో అమలవుతున్న ఉచిత పథకాలు ప్రజల అభివృద్ధికి ఉపయోగపడాల్సిన బదులు దుర్వినియోగానికి గురవుతున్నాయని తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధికార ప్రతినిధి బొంగు వెంకటేష్ గౌడ్ అన్నారు. ఎన్నికల్లో విజయం సాధించాలనే ఉద్దేశంతో రాజకీయ పార్టీలు ఉచిత పథకాలను ప్రకటిస్తుండగా, వాటి వల్ల ప్రభుత్వాలపై తీవ్ర ఆర్థిక భారం పడుతోందని పేర్కొన్నారు.మహిళలకు ఉచిత బస్సు పథకం, ఉచిత విద్యుత్, రేషన్ బియ్యం, పెన్షన్ వంటి పథకాలు అర్హులు కాని వారికీ అందుతున్నాయని విమర్శించారు. ఉచితాలకు అలవాటు పడిన ప్రజలు పనుల పట్ల ఆసక్తి కోల్పోతుండటంతో గ్రామాల్లో కూలీల కొరత ఏర్పడి రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ ఉచితాల భారాన్ని చివరకు పన్నుల రూపంలో ప్రజలే భరిస్తున్నారని అన్నారు.అయితే విద్యార్థుల మధ్యాహ్న భోజనం, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్య పథకాలు వంటి ఉచితాలు సమాజానికి మేలు చేస్తాయని తెలిపారు. కాబట్టి ఉచిత పథకాలు అర్హులకు మాత్రమే అందేలా కఠినంగా అమలు చేసి, అనర్హులను తొలగించాలని ప్రభుత్వాన్ని కోరారు.

## మర్పల్లి మెథడిస్ట్ చర్చిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**విశాలభారతి, మర్పల్లి:** క్రిస్మస్ వేడుకలను మర్పల్లి మెథడిస్ట్ సంఘం ఆధ్వర్యంలో గురువారం రాత్రి క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఏసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకొని చర్చి పరిసర ప్రాంతమంతా పండుగ వాతావరణంతో కలకలలాడింది. క్రిస్మస్ వేడుకల ప్రారంభ సూచికంగా చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. గ్రామంలో సిలువను ముందు ఉంచి క్రైస్తవులు ప్రార్థన గీతాలు ఆలపిస్తూ ఊరేగించారు. రాత్రి సమయంలో ముందుగా సంఘ పెద్దలు సర్పంచ్ రామేశ్వర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. ఆధ్యాత్మిక సందేశాలతో చర్చి ప్రాంగణం మొత్తం మారుమోగాయి. శాంతి ప్రేమ సోదర భావం అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాల కార్యక్రమాలను సంఘ పెద్దలు ఏర్పాటు చేశారు. చర్చిని విద్యుత్ దీపాలతో అద్భుతంగా అలంకరించారు. చర్చి మొత్తం విద్యుత్ దీపాలతో మెరిసిపోతూ భక్తులను ఆకట్టుకున్నాయి. రాత్రి మొత్తం భజనలతోస్కిట్లతో పలువురు అలరించారు. ఈ వేడుకల్లో సంఘ పెద్దలు మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బండారి రాములు కుటుంబాన్ని పరామర్శించిన ఎర్రబెల్లి



**దేవరుప్పుల, విశాలభారతి:** మండలం,పెద్దమదూరు గ్రామ బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బండారి రాములు తల్లి బీరమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు శుక్రవారం వారి ఇంటికి వెళ్ళి బీరమ్మ చిత్రపటానికి పూలమాల వేసే నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి బీరమ్మ మృతి కుటుంబానికి తీరనిలోటని ఆవేదన వ్యక్తం చేసి బాధిత కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ బిఆర్ఎస్ జిల్లా నాయకులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్,పల్ల సుందర్ రామిరెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్, మాజీ ఎంపీపీ కొల్లూరి సోమన్న, మండల పార్టీ ఉపాధ్యక్షుడు నల్ల ఉమేష్, సర్పంచ్ పానుగంటి గిరి, ఉప సర్పంచ్ చంద్రగిరి సంపత్ గౌరిపెల్లి సంపత్, పానుగంటి కృష్ణ, మాజీ ఉపసర్పంచ్ మానుపాటి వెంకటేష్ వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బంగ్లాదేశ్ హిందువుల దాడులపై కేంద్రం స్పందించాలి



- కామిశెట్టి భాస్కర్ గుప్తా అయ్యప్ప దేవాలయం అధ్యక్షులు

**చౌటుప్పల్, విశాలభారతి:** పట్టణ కేంద్రంలోని శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప దేవాలయంలో అన్న ప్రసాద వితరణ పాలకుర్ల లక్ష్మీనారాయణ గౌడ్ జ్ఞాపకార్థం వారి ధర్మపత్రి పాలకుర్ల శ్రీదేవి కూతుర్లు నికిత,దీక్షిత,లక్ష్మిప్రసన్న మరియు శ్రీ సంద గళ్ళ నాగరాజు గౌడ్ శిల్పలత దంపతులు కుమారులు రాహుల్ గౌడ్ నిహాల్ గౌడ్ కుటుంబ సభ్యులు అన్న ప్రసాద వితరణ చేసినారు. దేవాలయం అధ్యక్షులు మాట్లాడుతూ బంగ్లా దేశ్ లో హిందువులపై జరుగుతున్న దాడులపై కేంద్రం ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకోవాలి. లేకపోతే బంగ్లాదేశ్ లో హిందులు మరియు హిందూ ధర్మము మనుగడ కోల్పోతుంది ఈ సందర్భంగా అయన అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప దేవాలయం అధ్యక్షులు కామిశెట్టి భాస్కర్ గుప్త గురుస్వామి,వ్యవస్థాపక బొబ్బిళ్ల మురళి గురుస్వామి తూర్పాటి శంకర్ గురుస్వామి ప్రధాన కార్యదర్శి చింతల సాయిలు గురుస్వామి గురుస్వాములు కంచరకుంట్ల వెంకట్ రెడ్డి దేవరపేల్లి గోవర్ధన్ రెడ్డి,ఉప్పు ఆంజనేయులు అంతటి రాము,గౌడ్,సుక్క సుదర్శన్,గుత్తికొండ సుధీర్, పెద్దగోని రమేష్ గౌడ్,కుంటల శశికాంత్,బాలగోని మల్లేశం గౌడ్ బొడ్డు రాజేందర్ రెడ్డి బాలగొని రాము గౌడ్ బాలగోని లక్ష్మణ్ గౌడ్ విజయ్ పాశం కృష్ణ,పల్సం రాజేష్ గౌడ్,బొడ్డు రాజేందర్ రెడ్డి,పెంబర్ల గణేష్,జిట్ట శివకృష్ణ,మాదాని సంపత్ కుమార్,యస్ఆర్పీ తెజేశ్వర్,సింగిరికొండ మనీష్,మంద విజయ్ రెడ్డి,కళ్లెం కృష్ణ, జోగేరందర్,నారెందర్ నాయక్,కళ్లెం తీరమలేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సిపిఐ ఆవిర్భావ దినోత్సవ వేడుక



- త్యాగాల చరిత్ర పోరాటాల చరిత్ర ఎర్రజెండాది
- పల్లె శేఖర్ రెడ్డి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు

**చౌటుప్పల్, విశాలభారతి:** మున్సిపల్ కేంద్రంలోని మండల పార్టీ కార్యాలయం పై సిపిఐ జెండాను సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పల్లె శేఖర్ రెడ్డి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 1925 డిసెంబర్ 26వ తారీఖున ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని కాన్పూర్లో ఆవిర్భవించిందని నాటి నుండి నేటి వరకు పేద ప్రజలకు అండగా ఉంటూ వారి సమస్యలపై ప్రజా పోరాటాలు నిర్వహించిన పార్టీ సిపిఐ అని అన్నారు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో 4500 మంది ప్రాణ త్యాగాలు చేసి పది లక్షల ఎకరాల భూమిని పంచిన ఘన చరిత్ర కమ్యూనిస్టు పార్టీకే ఉందన్నారు గత 100 సంవత్సరాల కాలంలో అనేక ఆటుపోట్లు వచ్చిన ప్రజల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేసిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీకి ఉందని అన్నారు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100 సంవత్సరాల ముగింపు ఉత్సవాలు భాగంగా జనవరి 18వ తేదీన ఖమ్మం జిల్లా కేంద్రంలో లక్షలాది మందితో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని ఈ బహిరంగ సభకు భారత కమ్యూనిస్టు పార్టీ సభ్యులు,సానుభూతిపరులు,మేధావులు,పాల్గొని ఈ యొక్క బహిరంగ సభ ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపల్ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి,సహాయ కార్యదర్శి ఉడత రామలింగం ,కొండూరు వెంకటేష్,టంగుటూరి రాములు,బద్దుల సుధాకర్,రొండి నరసింహ,దాసరి మనోహర్,నీల బిక్షపతి,బోయ మంకులు,దాసరి కృష్ణ,బెదరకోట యాదయ్య ఉబ్బు దర్శన్,తదితరులు పాల్గొన్నారు.

## జిన్నారం కాలనీలో ఉచిత వైద్య శిబిరం



- ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి సర్పంచ్ విజయ శ్రీశైలం

**విశాలభారతి, అబ్దుల్లాపూర్ మెట్ :** నోవా గ్రూప్ ఆఫ్ మెడికల్ అండ్ సైన్స్ కళాశాల ఆధ్వర్యంలో అబ్దుల్లాపూర్ మెట్ మండలం జిన్నారం కాలనీలో ఉచిత వైద్య శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అబ్దుల్లాపూర్ గ్రామ సర్పంచ్ మందుగుల విజయ శ్రీశైలం, ఉపసర్పంచ్ అంతటి సుష్మ అశోక్ గౌడ్ పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ విజయ శ్రీశైలం మాట్లాడుతూ..గ్రామీణ ప్రజలు ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఇలాంటి శిబిరాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ఆరోగ్యం బాగుంటేనే కుటుంబం, సమాజం ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వంతో పాటు విద్యాసంస్థలు, ప్రైవేట్ సంస్థలు కూడా ప్రజారోగ్య పరిరక్షణకు ముందుకు రావడం అభినందనీయమని సర్పంచ్ తెలిపారు.భవిష్యత్తులో కూడా ఇలాంటి వైద్య శిబిరాలు మరిన్ని గ్రామాల్లో నిర్వహించాలని కోరారు.ఉపసర్పంచ్ అంతటి సుష్మ అశోక్ గౌడ్ మాట్లాడుతూ.. మహిళలు, వృద్ధులు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఆరోగ్యంపై అవగాహన పెంపొందించుకోవడం ఎంతో అవసరమని అన్నారు.ఈ వైద్య శిబిరంలో నోవా గ్రూప్ వైద్యులు వివిధ రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వైద్య సూచనలు ఇచ్చారు. మందులను కూడా ఉచితంగా అందించారు. జిన్నారం కాలనీకి చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వైద్య సేవలను వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాలనీ పెద్దలు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## స్వర్గీయ గడ్డం శైలజ కు నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు




**విశాలభారతి, మర్పల్లి :** తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి గౌరవ గడ్డం ప్రసాద్ కుమార్ సతీమణి కీర్తిశేషులు గడ్డం శైలజా గారి ఐదవ వర్ధంతి సందర్భంగా మర్పల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అధ్యక్షుడు తుమ్మల సురేష్ యాదవ్ ఆధ్వర్యంలో వారికి ఘన నివాళులు అర్పించారు. శుక్రవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆమె చిత్రపటాన్ని ఏర్పాటుచేసి పూలను వేసి ఘన నివాళులు అర్పించారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల ను కార్యకర్తలను ఎంతగానో ఆదరించేదని ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించే వారిని గుర్తు చేసుకున్నారు. స్పీకర్ ప్రసాద్ కుమార్ కు నీడలా వెన్నుండి చేదోడు వాదోడుగా ఉండి కుటుంబ బాధ్యతలన్నీ తన భుజాలపై వేసుకునే వారన్నారు. ప్రజాసేవలో నిమగ్నమైన ప్రసాద్ కుమార్ కు అండగా ఉంటూ ప్రోత్సహించింది. ప్రజల పట్ల చూపించిన ఆప్యాయత అనురాగాలు మరువలేనివి అని చెప్పుకొచ్చారు. ఆ మహనీయ మాతృమూర్తి చూపించిన స్నేహం ,త్యాగం, అనురాగం వెలకట్టలేనిదని ఆ మాతృమూర్తిని స్మరించుకున్నారు. అనంతరం మర్పల్లి ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మర్పల్లి సర్పంచ్ ఎం రామేశ్వర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, సుభాష్ యాదవ్, నాగేష్ దివాకర్, పాండు నాయక్, నర్సింలు యాదవ్, శేఖర్ యాదవ్, రతన్, రవీందర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, రమేష్, ఈశ్వర్, నందు, సలీం ఖాన్ వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ సర్పంచ్లు సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప ఆశీస్సులతో అందరూ సుఖ సంతోషాలతో వుండాలి

- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**నాచారం, విశాలభారతి:** అయ్యప్ప స్వామి ఆశీస్సులతో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. చిలుక నగర్ శివాలయం లో దాసరి కృష్ణ ఆహ్వానం మేరకు జరిగిన అయ్యప్ప స్వామి మహా పడి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆ స్వామి వారి ఆశీస్సులు అందరి మీద వుండాలి అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర నూతన చట్టాలు కార్మిక వ్యతిరేకం

- సీఐటీయూ ఆధ్వర్యంలో ఈసీఐఎల్ చౌరస్తాలో నిరసన




**నాచారం, విశాలభారతి:** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన పాలసీలు ఎంజీఎన్ఆర్ఈజీఏ, నూతన విద్యుత్ చట్టం, నాలుగు లేబర్ కోడ్స్, శాంతి ఒప్పందం వంటి ప్రజా వ్యతిరేక చట్టాలను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం సీఐటీయూ కాప్రా సర్కిల్ కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. సీఐటీయూ కాప్రా సర్కిల్ కమిటీ కన్వీనర్ పి. గణేష్ నేతృత్వంలో కమలానగర్ సీఐటీయూ కార్యాలయం నుంచి ఈసీఐఎల్ ఎక్స్ రోడ్ వరకు ర్యాలీ నిర్వహించి, అనంతరం ఈసీఐఎల్ చౌరస్తాలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా పి. గణేష్ మాట్లాడుతూ.. నాలుగు లేబర్ కోడ్స్ పూర్తిగా కార్మిక వ్యతిరేకమని, వీటి వల్ల ఉపాధి అవకాశాలు తగ్గి 12 గంటల పనిగంటలు విధించే ప్రమాదం ఉందన్నారు. అలాగే ఎంజీఎన్ఆర్ఈజీఏ నూతన విధానం వల్ల గ్రామీణ కార్మికులకు ఉపాధి కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు. మేడ్చల్ జిల్లా సీఐటీయూ మాజీ అధ్యక్షుడు కోమటి రవి మాట్లాడుతూ.. నూతన విద్యుత్ చట్టం ద్వారా ఉచిత విద్యుత్తును రద్దు చేసి విద్యుత్తు రంగాన్ని ప్రైవేటుకు అప్పగించే ప్రయత్నం జరుగుతోందని విమర్శించారు. శాంతి ఒప్పందం వల్ల అణు విద్యుత్తు రంగంలో ప్రజా భద్రతకు ముప్పు ఏర్పడే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీవీ సత్యనారాయణ, ఉన్నికృష్ణ, వెంకట్, మణికంఠ, సంతోష్, షరీఫ్, సఫియా, శ్రీనివాస్, శ్రీనివాసరావు, దుర్గయ్య, శివన్నారాయణ, యాదగిరిరావు, కొండల్ రెడ్డి, రవిశంకర్, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## దుమ్ము లేస్తుందని రోడ్డు ఎక్కిన వ్యాపారులు



**అశ్వాపురం, విశాలభారతి:** మండల కేంద్రంలో రోడ్డు విస్తరణ పనులలో భాగంగా చేపడుతున్న పనులు తీవ్ర జాప్యం చేసుకొని నిర్లక్ష్యానికి గురి కావడంతో రోడ్డు పై నుండి లేస్తున్న దుమ్మును తట్టుకోలేక వ్యాపారులు శుక్రవారం రోడ్డుపై బైఠాయించి ధర్నాకు దిగారు. రోడ్డు పనులను వెంటనే చేపట్టాలని నినాదాలు చేశారు. అధికారులు కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం వల్ల తమ వ్యాపారాలు తీవ్రమైన దుర్భర స్థితికి చేరుకున్నాయని వాపోయారు. వాహనాల రాకపోకల దాటికి విపరీతంగా లేస్తున్న దుమ్ముతో శ్వాసకోశ వ్యాధులకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణం వెంటనే రోడ్డు పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ధర్నా చేస్తున్న విషయం తెలుసుకొని అశ్వాపురం ఎస్సై రాజేష్ ఆందోళన వద్దకు వచ్చి విరమింప చేశారు.

# ప్రభుత్వ హాస్పిటల్‌ను అకస్మిక తనిఖీ చేసిన పినపాక ఎమ్మెల్యే



**భద్రాద్రి ప్రతినిధి, విశాలభారతి:** ఆళ్లపల్లి మండల పర్యటనలో భాగంగా పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ప్రభుత్వ హాస్పిటల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసి, ప్రజలకు అందుతున్న వైద్య సేవల స్థితిగతులపై సమగ్రంగా పరిశీలించారు.హాస్పిటల్ వార్డుల్లో చికిత్స పొందుతున్న రోగుల వద్దకు స్వయంగా వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితులు, డాక్టర్లు మరియు సిబ్బంది అందిస్తున్న సేవలు, వసతుల నాణ్యతపై వివరంగా అడిగి తెలుసుకున్నారు. రోగులు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా తెలుసుకుని వెంటనే పరిష్కార చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం హాస్పిటల్‌లోని స్టోర్ రూమ్, ల్యాబ్‌లను తనిఖీ చేసి, ఔషధాల లభ్యత, వైద్య పరికరాల స్థితి, పరీక్షల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఆసుపత్రి అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతుల కల్పనపై అధికారులతో విస్తృతంగా చర్చించారు.ముఖ్యంగా హాస్పిటల్ ప్రాంగణ భద్రత దృష్ట్యా ప్రహరీ గోడ నిర్మాణం అత్యవసరమని గుర్తించి, ఇందుకు సంబంధించిన అంశంపై ఐటిడిఏ అధికారులతో మాట్లాడి నిధుల మంజూరుకు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత. గ్రామీణ ప్రాంత ప్రజలకు కూడా పట్టణ స్థాయి వైద్య సేవలు అందించడమే మా లక్ష్యం. ఆసుపత్రుల అభివృద్ధిలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేదని స్పష్టం చేశారు.ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందేలా నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తామని ఎమ్మెల్యే ఆదేశించారు తెలిపారు.

## గురుకుల ప్రవేశ పరీక్ష పుస్తకాలు అందజేసిన జై భీమ్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్



**పగిడేరు, విశాలభారతి:** తెలంగాణ గురుకులాల్లో ప్రవేశ పరీక్షలకు సిద్ధమవుతున్న పగిడేరు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు జై భీమ్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ తరపున శుక్రవారం శాంతినగర్ విష్డమ్ స్టడీ సెంటర్‌లో గురుకులం ప్రవేశ పరీక్ష పుస్తకాలను అందజేసినట్లు ట్రస్ట్ నిర్వాహకులు బూర్గుల కరుణాకర్ భీమ్ ఒక ప్రకటనలో తెలిపారు. జై భీమ్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పగిడేరు శాంతినగర్‌లో విష్డమ్ స్టడీ సెంటర్‌ను ప్రారంభించి నర్సరీ నుంచి 10వ తరగతి వరకు విద్యార్థినీ, విద్యార్థులకు ఉచిత ట్యూషన్ ఏర్పాటు చేసి గురుకులం, నవోదయ, సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్షలకు గైడెన్స్ (కోచింగ్) అందిస్తున్నట్లు తెలిపారు. ఈ మహోన్నత కార్యక్రమాన్ని త్వరలోనే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అన్ని గ్రామాల్లో ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. గ్రామంలో పుట్టి, పెరిగి ఉన్నత స్థానాల్లో స్థిరపడిన గ్రామ పౌరులను సంప్రదించి "గో బ్యాక్ టూ విలేజ్ - పే బ్యాక్ టూ సొసైటీ" అనే కాన్సెప్ట్‌తో విద్యావంతుల టైమ్, టాలెంట్, ట్రెజర్‌ను సేకరించి ప్రతి గ్రామంలో ఉచిత ట్యూషన్లు నిర్వహించనున్నట్లు వివరించారు. ఈరోజు అందజేసిన గురుకులం ప్రవేశ పరీక్ష పుస్తకాలను వేర్పుల వెంకటేశ్వర్లు సైంటిస్ట్ అందజేశారని ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గైడ్ టీచర్ గులగట్టు రోజా, గ్రామస్తులు బూర్గుల కమలమ్మ, గులగట్టు అరవింద్, బి.వి.కె. మౌర్య, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## వందేళ్ళుగా జనం గుండెల్లో సిపిఐది మహోన్నత స్థానం

- **ప్రజా ఉద్యమాలే సీపీఐ ఆయుధం**
- **ప్రజాఉద్యమాలకు పార్టీ శ్రేణులు అనునిత్యం పునరంకితం కావాలి**
- **దేశ భవితకు కమ్యూనిజమే మార్గం**
- **అమరుల త్యాగాలు వృదాకానివ్వం**
- **సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం**
- **పాల్వంచలోఘనంగా సీపిఐ శత వసంతాల ముగింపు వేడుకల**



**పాల్వంచ, విశాలభారతి:** ప్రజా ఉద్యమాలే సీపీఐకి ఆయుధమని, మనిషిని మనిషి దోపిడి చేయని సమసమాజ నిర్మాణంకోసం ఆవిర్భవించిన సిపిఐ నాటి నుంచి నేటివరకు ప్రజలను చైతన్యవంతులుగా తీర్చిదిద్దుదూ ప్రశ్నించే తత్వాన్ని నేర్పిందని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం పునరుద్ఘాటించారు. సిపిఐ శత వసంతాల ఆవిర్భావ వార్షికోత్సవాల ముగింపు వేడుకలను పాల్వంచలోనీ చంద్ర రాజేశ్వరరావు భవన్ (సీపీఐ కార్యాలయం వద్ద) ఘనంగా నిర్వహించారు. కార్యలయం ఎదుట అరుణపతకని ఆవిష్కరించారు. అనంతరం ద్విచక్ర వాహన ర్యాలీ తో మండల పరిధిలోని పాండురంగపురం గ్రామంలో 100 సంవత్సరాల పైలాన్ వద్ద అరుణపతకని ఆవిష్కరించి ఏర్పాటు చేసిన సభల్లో ఆయన మాట్లడుతూ కార్మిక, కర్షక, ప్రజల కోసం, ప్రజా హక్కుల కోసం రాజీలేని పోరాటాలు చేసే సత్తా కమ్యూనిస్టలకే ఉంది అన్నారు. దేశ స్వాతంత్ర్య కోసం, పాలక వర్గాల ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతర ఉద్యమాలతో ప్రజా చైతన్యాన్ని రగిలించిన పార్టీ సిపిఐ ఎన్నో త్యాగాలు చేస్తూ బ్రిటీష్ కాలం నుండి సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటాలకు, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అండగా ఉండేందుకు ఏర్పడిందని స్పష్టం చేశారు. అప్పటి రజాకార్ల, భూస్వాముల, పెత్తందారులకు వ్యతిరేకంగా పోరాటాలు చేసి దొరలను, దేశ్‌ముఖ్‌లను తరిమికొట్టి లక్షలాది ఎకరాల భూమిని పంచి బాంచన్ దొర నీకాల్మోకుత అని బతికే బడుగు బలహీన జీవులు బందూకులు పట్టించి గెరిల్లా రైతాంగ పోరాటం నడిపించిన చరిత్ర సీపీఐదన్నారు. అధికారం ఉన్నా లేకున్నా ప్రజా హక్కుల పరిష్కారమే ధ్యేయంగా ఉద్యమిస్తున్న పార్టీ సిపిఐ అన్నారు. 100 ఏండ్ల సుధీర్ఘ ప్రస్తానంలో సిపిఐ నిర్వహించిన పోరాటాలు, ఉద్యమాలతో ప్రజలకు, కార్మికవర్గానికి అనేక హక్కులు, సౌకర్యాలు సాధించి పెట్టిట్టామని, ఎందరో అమరవీరులు నేలకొరిగారని, మరెందరో ప్రజలకోసం తమ జీవితాలను త్యాగం చేశారని వారి ఆశయాలను సాధించేందుకు పార్టీ శ్రేణులు అనునిత్యం శ్రమించాలని కోరారు. ఉద్యమాలు నిర్వహించి నిర్మాణపరంగా గ్రామ స్థాయి నుండి పట్టణ స్థాయి వరకు పార్టీని బలోపేతం చేసే విషయంలో ప్రతి కార్యకర్త కృషిమరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అడుసుమిల్లి సాయిబాబా, వీసంశెట్టి పూర్ణచంద్రరావు, ఉప్పుశెట్టి రాహుల్, ఉప్ప సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.
ఎంపీటీసీ జడ్పీటీసీ ఎన్నికల్లో బిసిలకు 42 శాతం ఇవ్వాలని

## ఎంపీటీసీ జడ్పీటీసీ ఎన్నికల్లో బిసిలకు 42 శాతం ఇవ్వాలని

- **బిఆర్ఎస్ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు డిమాండ్**



**చర్ల, విశాలభారతి:** స్థానిక ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని అనేక మాయ మాటలు చెప్పి మోసం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం బిసిల ఆత్మగౌరవాని దెబ్బతీసింది రిజర్వేషన్లు 50 శాతం దాటకూడదని తెలిసి కూడా అసెంబ్లీలో బిల్లు తీర్మానం చేసారు కోర్టు ఒప్పుకోలేదని బిసిలకు 42 శాతం రిజర్వేషన్ పక్కన పెట్టారు పంచాయతీ ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయలేదు ఎంపీటీసీ జడ్పీటీసీ ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు.అమలు చేయలేని హామీలు ఇచ్చి రాష్ట్రంలో ప్రజలందరిని మోసం చేసారు.ఏ వర్గానికి కూడా న్యాయం జరగటం లేదు.ఉద్యోగులకు 5 డిఎ లు నూతన పిఆర్సీ మాట లేదు రిటైర్డ్ అయిన ఉద్యోగులకు పెన్షన్ బెనిఫిట్స్ ఇవ్వడం లేదు రైతులకు రైతు బంధు రాలేదు యూరియా లేదు ఆసరా పెన్షన్ వారికి 4 వేలు లేవు కళ్యాణ్ లక్ష్మి తులం బంగారం లేదు కెసిఆర్ కిట్టు లేదు అమ్మాయి పుడితే 13 వేలు అబ్బాయి పుడితే 12 లేవు గ్యాస్ కి 1000 కట్టించుకుంటున్నారు.మహిళలకు ఎవరికి కూడా న్యాయం జరగటం లేదు మహిళలను కోటీశ్వరలను చేస్తానని మోసం చేసారు.బీద ప్రజలకు చీరలు ఇవ్వాలేని ప్రభుత్వం కోటీశ్వరలను ఏలా చేస్తుంది తెల్ల రేషన్ కార్డు ఉన్న బీద ముసలి వాళ్లు లక్షల్లో ఉంటే డ్వాక్రా మహిళలకు ఇచ్చి చేతులు దులుపుకుంది. ఇప్పుడు బీసీలను మోసం చేస్తున్నారు కాంగ్రెస్ ప్రభుత్వం బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని బిసిలు అమాయకులు కాదు రాష్ట్రంలో 56 శాతం ఉన్న బిసిలు తిరగబడెతే ఏం జరుగుతుందో ప్రభుత్వాని నిలదీశారు

## ప్రమాదవశాస్తు గోదావరిలో పడి జాలారి మృతి



- **చింతిర్యాలలో విషాదఛాయలు**
- **గాలింపునకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టిన సిఐ అశోక్ రెడ్డి**



**అశ్వాపురం, విశాలభారతి :** అతడో గజీతగాడు అందులోనూ గంగమ్మ పుత్రుడు గత మూడు దశాబ్దాలుగా చాపల వేటను వృత్తిగా ఎంచుకొని జీవనాన్ని కొనసాగిస్తూ వస్తున్నాడు. చివరకు గజతగాడే గోదావరిలో పడి ప్రమాదవశాస్తూ మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. చింతిర్యాల గ్రామానికి చెందిన నాగుల వెంకటరమణ (43) శుక్రవారం తెల్లవారుజామున ఆ గ్రామానికి చెందిన కొందరు సహచర చేపల వేటగాళ్లతో కలిసి చింతిర్యాల సమీపంలోని గోదావరిలో అంతకుముందే అమర్చి ఉంచిన వలలలో చాపలు తీసేందుకు వెళ్లారు. గోదావరిలోకి వెళ్లిన తరువాత కొందరు గోదావరిలో ఉన్న వలలలో చేపలను వెతుకుతుండగా పడవ ఇంజను ఆగిపోయింది. సరిగ్గా అదే సమయంలో వెంకటరమణ ఒంటిపై దుప్పటి కప్పుకొని ఇంజన్ మోటర్ ను స్టార్ట్ చేసేందుకు ప్రయత్నిస్తుండగా ఒక్కసారిగా దుప్పటి ఇంజన్ కు తట్టుకొని మెడకు మెలుసుకోవడంతో గొంతుకు ఉన్న దుప్పటి తెగి ప్రమాదవశాస్తూ గోదావరి లో పడిపోయాడు. దీన్ని గమనించిన అతని వెంట ఉన్నవారు అతని కాపాడేందుకు ప్రయత్నించినా ప్రయోజనం లేకుండా పోయింది. దీంతో వారు స్థానిక పోలీసులకు సమాచారం అందించారు.

**యుద్ధ ప్రాతిపదికన గాలింపు చర్యలు చేపట్టించిన సిఐ అశోక్ రెడ్డి**

చేపల వేటకు వెళ్లిన జాలారి ప్రమాదవశాస్తు గోదావరిలో పడి గల్లంతయ్యాడు అన్న విషయం తెలుసుకున్న అశ్వాపురం సిఐజి అశోక్ రెడ్డి హుటాహుటిన చింతిర్యాలలోని గోదావరి వద్దకు చేరుకొని ప్రమాదం జరిగిన తీరును గురించి తెలుసుకున్నాడు. గల్లంతైన వ్యక్తి కోసం జాలర్లు వెతుకుతుండగానే యుద్ధ ప్రాతిపదికన డి డి ఆర్ ఎఫ్, ఫైర్ సిబ్బందిని ప్రమాదం జరిగిన గోదావరి పరివాహక ప్రాంతానికి రప్పించి గాలింపు చర్యలను ముమ్మరం చేశాడు. మృతదేహం ఆచూకీ తెలిసేంతవరకు అక్కడే ఉండి రక్షణ చర్యలు చేపట్టాడు. చివరకు మృతదేహాన్ని కుటుంబీకులకు అప్పగించాడు. మృతుడికి భార్య ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు.

మృతుని తమ్ముడు నాగుల సింహాచలం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని పోస్టుమార్టానికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

**మృతదేహాన్ని సందర్శించిన ప్రముఖులు**

గోదావరిలో పడి ప్రమాదవశాత్తు మృతి చెందిన వెంకటరమణ మృతదేహాన్ని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కందుల కృష్ణార్జునరావు అలాగే స్థానికులు వెన్న అశోక్ కుమార్, ఎండి సర్ఫుద్దీన్ తోపాటు పలువురు ప్రముఖులు సందర్శించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. గోదావరిలో వ్యక్తి గల్లంతయ్యాదన్న విషయం తెలియడంతో చింతిర్యాలతో పాటు చింతిరాల కాలనీ, అశ్వాపురానికి చెందిన అనేక మంది గోదావరి వద్దకు జనం పెద్ద ఎత్తున చేరుకున్నారు. మృతుడి కుటుంబీకుల ఆర్తనాదాలు చూసి చలించిపోయారు.

## క్రీస్తు యేసు సంఘం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



- **ముఖ్య అతిథిగా ఉపసర్పంచ్ నూనె శ్రీను**

**అశ్వారావుపేట, విశాలభారతి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం వడ్లగూడెం గ్రామంలో క్రీస్తు యేసు సంఘం ఆధ్వర్యంలో గ్రామ ప్రజల ఆరోగ్య సంరక్షణ లక్ష్యంగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. క్రీస్తు పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ శిబిరానికి ముఖ్య అతిథిగా ఉపసర్పంచ్ నూనె శ్రీను హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో సత్తుపల్లి లైఫ్ కేర్ హాస్పిటల్‌కు చెందిన డాక్టర్ షేక్ ఖాసీం (ఎండీ - జనరల్ మెడిసిన్), గ్రామీణ వైద్యులు, సోషల్ వర్కర్ దండు రామారావు పాల్గొని ప్రజలకు వైద్య సేవలందించారు. శిబిరంలో భాగంగా గ్రామానికి చెందిన ప్రజలకు షుగర్, బీపీ, ఈసీజీ, గుండె సంబంధిత పరీక్షలు నిర్వహించారు. మొత్తం 200 మందికి పైగా ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు చేసి, అవసరమైన మందులను కూడా ఉచితంగా అందజేశారు.ఈ సందర్భంగా పాస్టర్ యెహోషువ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత ప్రజలకు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరమని అన్నారు. ప్రజలు తమ ఆరోగ్యంపై నిరంతరం శ్రద్ధ వహించాలని, అవసరమైనప్పుడు వైద్యులను సంప్రదించాలని సూచించారు. అలాగే భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రీస్తు యేసు సంఘం సభ్యులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేశారు. గ్రామ ప్రజలు ఉచిత వైద్య సేవలు అందించిన వైద్యులకు, సంఘ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## దశ దిశ కర్మలకు ఆర్థిక సహాయం




**విశాలభారతి, కరకగూడెం:** మండలం చిరుమళ్ళ గ్రామపంచాయతీ పోలకమతోగు గ్రామానికి చెందిన సుతారి చలపతిరావు మరణించడం జరిగింది దశ దిశ కర్మలకు ఆర్థిక సహాయం 2000 రూపాయలు చందా నర్సింహారావు ట్రస్ట్ ద్వారా ఇవ్వడం జరిగింది వారి కుటుంబ సభ్యులు చందా మధు చందా హరికృష్ణ వెంకటనారాయణ జలంధర్ అశోక్ జగపతి నరసింహారావు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఊకే అప్పారావు రాఘవులు భూషణం ముసలయ్య పాల్గొన్నారు.

## మాట ఇస్తే తప్పను సర్పంచ్ అజ్మీరా జామల్లా నాయక్

- **సొంతంగా మూడు గుంటల భూమి గ్రామపంచాయతీకి స్థలంనికి కేటాయింపు**
- **5 లక్షల రూపాయలతో ఎల్లమ్మ గుడి పునర్నిర్మాణం**



**కురవి విశాలభారతి:** మహబూబాబాద్ జిల్లా,తూర్పు తండ గ్రామ పంచాయతీ బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ గా అజ్మీర జామల్లా నాయక్, ఉప సర్పంచ్ లావుడియా కవిత రవి నాయక్ స్థానిక సంస్థల ఎన్నికల్లో తూర్పు తండా పీఠాన్ని కైవాసం చేసుకున్నారు. సర్పంచ్ అజ్మీర జామల్లా నాయక్ మాట్లాడుతూ. 2025 స్థానిక సంస్థల ఎన్నికల్లో నేను పుట్టిన గ్రామానికి మంచి చేయాలని దృఢ సంకల్పంతో పోటీలో నిలబడ్డాడన్నారు. గ్రామ ప్రజలకు సర్పంచిగా పోటీ చేస్తున్నా అని బరిలో దిగిన సర్పంచ్ ఆడిన మాట తప్పులేదని నిరూపించుకున్నారు. స్థానిక సంస్థల ఎలక్షన్లలో ఎంతో కొంత మంది ఎలక్షన్లో ఎన్నో హామీలు ఇస్తారు. కానీ మాట ఇస్తే తప్పేదే లేదని మాట నెరవేర్చి చూపిస్తున్న తూర్పు తండ సర్పంచ్ గ్రామ ప్రజలు మాపై నమ్మకంతోని గ్రామపంచాయతీని అభివృద్ధి తీర్చిదిద్దాలని మనస్ఫూర్తిగా కోరుకొని మాకు చక్కటి అవకాశం ఇచ్చారన్నారు. తూర్పు తండ గ్రామపంచాయతీ నూతన భవనానికి సర్పంచ్ మూడు గుంటల భూమి ఇస్తున్నామని అన్నారు. అలాగే మా తండావాసుల కోసం 5 లక్షల రూపాయలతో ఎల్లమ్మ గుడి పునః నిర్మాణానికి ఇస్తానని ఎలక్షన్లో హామీ ఇచ్చాను గెలిచాక మాట తప్పేదే లేదని నా సొంత గా గుడికి నిర్మాణానికి ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. ఓట్లేసి గెలిపించిన తూర్పు తండ గ్రామ ప్రజలకు ప్రత్యేకమైన ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

## కాంగ్రెస్ పాలనలోనే గ్రామాభివృద్ధికి నాంది

- **బంచరాయితండలో ఏరియా వారీగా కరెంటు కంట్రోల్ ఏబి స్విచ్ ఏర్పాటు**



**మహబూబాబాద్, విశాలభారతి:** మహబూబాబాద్ జిల్లా కురవి మండలం బంచరాయితండ గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాభివృద్ధికి స్పష్టమైన దిశ కనిపిస్తోందని మరోసారి నిరూపితమైంది. గతంలో ఎప్పుడూ చేయని విధంగా గ్రామంలో విద్యుత్ సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా సర్పంచ్ బాదావత్ కమ్లి ఫుల్యా, ఉప సర్పంచ్ భూక్య కల్పన భరత్ కీలక నిర్ణయం తీసుకున్నారు. శుక్రవారం గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ ప్రత్యక్ష పర్యవేక్షణలో కరెంటు కంట్రోల్ ఏబి స్విచ్‌లను ఏరియా వారీగా ఏర్పాటు చేశారు. గతంలో చిన్న సమస్య వచ్చినా మొత్తం గ్రామానికి కరెంటు నిలిచిపోయే పరిస్థితి ఉండేదని గ్రామస్తులు గుర్తు చేస్తున్నారు. అయితే ఇప్పుడు ఏరియా వారీగా నియంత్రణ వ్యవస్థ ఏర్పాటు చేయడం వల్ల అవసరమైన ప్రాంతాల్లో మాత్రమే కరెంటు ఆపే అవకాశం ఏర్పడింది. సర్పంచ్ బాదావత్ కమ్లి ఫుల్యా మాట్లాడుతూ, "కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల అవసరాలను కేంద్రంగా చేసుకుని పనిచేస్తోంది. ఆ దిశలో గ్రామ స్థాయిలో మేం బాధ్యతతో నిర్ణయాలు తీసుకుంటున్నాం. బంచరాయితండను అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్లడమే మా లక్ష్యం" అని తెలిపారు. ఉప సర్పంచ్ భూక్య కల్పన భరత్ మాట్లాడుతూ, "ఇది చిన్న పని కాదని, గ్రామ భద్రతకు, సౌకర్యాలకు ఇది కీలకమైన అడుగు. ప్రమాదాలు తగ్గుతాయి, మరమ్మతులు త్వరగా జరుగుతాయి" అని పేర్కొన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల సంవత్సరాలుగా పేరుకుపోయిన సమస్యలకు ఇప్పుడు పరిష్కారం దొరుకుతుందని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన స్వేచ్ఛ, సహకారంతోనే సర్పంచ్, ఉప సర్పంచ్ ప్రజలకు దగ్గరగా నిలబడి పనిచేస్తున్నారని గ్రామ పెద్దలు అభిప్రాయపడ్డారు.బంచరాయితండలో జరుగుతున్న ఈ మార్పులు కాంగ్రెస్ పాలనలో గ్రామాలకు వస్తున్న కొత్త ఉత్సాహానికి నిదర్శనంగా నిలుస్తున్నాయి.

## రాజేష్ కుటుంబానికి అండగా ఉంటాం

- **రాజేష్ మృతిపై సమగ్ర విచారణకు ఆదేశం**
- **ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య**



**కోదాడ, విశాలభారతి:** పోలీసుల కస్టడీలో మృతి చెందిన దళిత యువకుడు కర్ల రాజేష్ కుటుంబాన్ని గురువారం రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య పరామర్శించారు. రాజేష్ మృతికి దారితీసిన పరిస్థితులను ఆయన తల్లి లలితమ్మను అడిగి తెలుసుకున్నారు. పుట్టెడు దుఃఖంలో ఉన్న ఆమెను ఓదార్చుతూ, న్యాయం జరిగే వరకు కమిషన్ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, ఈ ఘటనపై వారం రోజుల్లోగా సమగ్ర విచారణ జరిపి నివేదిక అందించాలని జిల్లా కలెక్టర్, ఎస్పీలను ఆదేశించినట్లు తెలిపారు. బాధ్యులైన పోలీసు అధికారులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని, ఇప్పటికే సీఐని సస్పెండ్ చేశారని, మిగిలిన వారిపై కూడా విచారణ జరిపిస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వం నుంచి రూ. 4,12,000 చెక్కును బాధిత కుటుంబానికి నేడు అందజేయడం జరిగిందని మిగిలిన మొత్తాన్ని త్వరలోనే అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. బాధిత కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, నివసించేందుకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. 70 సంవత్సరాల తర్వాత కూడా ఎస్సీ ఎస్టీ లపై దాడులు జరగడం అమానుషం అన్నారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మార్పీఎస్ నాయకులు రాజేష్ మృతికి కారణమైన పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలని వినతిపత్రాన్ని అందించారు. ఈ పర్యటనలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు శంకర్ జిల్లా సంక్షేమ అధికారి దయానందరాణి, డీఎస్పీ శ్రీనివాసరెడ్డి, ఆర్డీవో సూర్యనారాయణ, తహసిల్దార్ వాజిద్ అలీ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు మాదిగ, వడ్డేపల్లి కోటేష్, కర్ల సుందర్ బాబు, గంధం పాండు, చీమ శ్రీనివాసరావు, గుండెపంగు రమేష్, ఏపూరి సత్యరాజు, బచ్చలకూరి ప్రసాద్, చింతిరాల బాలచంద్రుడు, కుడుముల శ్రీను, మల్లెపంగు సూరి, గుడిపాటి కనకయ్య సిద్దెల శ్రీను, పాతకోట్ల నాగరాజు, కొత్తపల్లి అంజయ్య, లంజపల్లి శ్రీను, సోమపంగు అశోక్, మరియు ఎంఆర్పిఎస్ నాయకులు పాల్గొన్నారు.

## భౌతికకాయానికి నివాళులర్పించిన మాజీ మంత్రి



**సూర్యాపేట, విశాలభారతి:** సూర్యాపేట నియోజకవర్గం పరిధిలోని పలు గ్రామాలలో శుక్రవారం మాజీ మంత్రివర్యులు, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి పలు మృతదేహాలకు నివాళులర్పించి, వారి కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా చివ్వెంల మండల కేంద్రంలో కరెంట్ షాక్ తో మృతి చెందిన తండ్రి మాదాసు బుచ్చయ్య, చిన్న కుమారుడు మాదాసు లోకేష్ ల పలు మృతదేహాలకు జిల్లా కేంద్రంలోని ఏరియా ఆసుపత్రిలో పూలమాలలు వేసి నివాళులర్పించి, అలాగే గుంపుల గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన నాతాల నారాయణమ్మ మృతదేహానికి నివాళులర్పించి, అదేవిదంగా లక్ష్మి నాయక్ తండలో అనారోగ్యంతో మృతి చెందిన బానోత్ లక్ష్మణ్ నాయక్ మృతదేహనికి పూలమాలవేసి నివాళులర్పించి వారి వారి కుటుంబ సభ్యులు పరామర్శించారు.

## కేజీబీవీ విద్యార్థినికి అస్వస్థత.. హాస్పిటల్‌కు తరలింపు

**నాగర్‌కర్నూల్, విశాలభారతి:** నాగర్‌కర్నూల్ జిల్లా తెలకపల్లి మండల కేంద్రంలోని కేజీబీవీలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని భాను గురువారం స్వల్ప అస్వస్థతకు గురైంది. విషయం గమనించిన పాఠశాల నిర్వాహకులు బాలిక కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చి దవాఖానలో చికిత్స చేయించి ఇంటికి పంపించారు. విద్యార్థికి డైజేషన్ కాకపోవడంతో స్వల్ప అస్వస్థతకు గురైనట్లు తెలిపారు.అయితే ఇంటికి వెళ్లాక కూడా మళ్లా అస్వస్థతకు గురికాగా.. కుటుంబ సభ్యులు నాగర్‌కర్నూల్ దవాఖానకు తరలించి చికిత్స చేయించగా.. శ్వాస సంబంధ వ్యాధిగా వైద్యులు గుర్తించారు.



# ఈ ఓటిటిలోకి వచ్చేసిన కీర్తి సురేష్ లేటెస్ట్ ఫ్లాప్!

యంగ్ అండ్ టాలెంటెడ్ స్టార్ హీరోయిన్ కీర్తి సురేష్ హీరోయిన్ గానే కాకుండా ఆమె లీడ్ రోల్ లో కూడా పలు సినిమాలు చేస్తున్న సంగతి తెలిసిందే. మరి ఈ సినిమాల్లో తన నుంచి ఇటీవల వచ్చిన చిత్రమే "రివాల్వర్ రీటా". ఓ క్రైమ్ కామెడీగా వచ్చిన ఈ సినిమా కూడా కీర్తి సురేష్ కి హిట్ గా నిలవలేకపోయింది. నిజానికి ఎపుడో విడుదల కావాల్సిన ఈ సినిమాని మేకర్స్ గత నెలాఖరున విడుదల అయ్యింది. ఇందులో కూడా పెద్దగా కంటెంట్ లేకపోవడం, పైగా బాగా ఆలస్యం అయ్యిన ప్రాజెక్ట్ కావడంతో ఆడియెన్స్ మొహం చాటేశారు. ఇక ఫైనల్ గా ఈ సినిమా ఇవాళ్టి నుంచి ఓటిటిలో స్ట్రీమింగ్ కి వచ్చేసింది. ఈ సినిమా హక్కులు నెట్ ఫ్లిక్స్ సొంతం చేసుకోగా అందులో ఇవాళ్టి నుంచి ఈ సినిమా అందుబాటులోకి వచ్చింది. ఈ సినిమాని కూడా చూడాలి అనుకుంటే నెట్ ఫ్లిక్స్ లో చూడొచ్చు.



# 'రాజు గారి పెళ్లి రో'..

యూత్‌లో మంచి క్రేజ్ ఉన్న హీరో నవీన్ పొలిశెట్టి ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'అనగనగా ఒక రాజు' ఇప్పటికే ప్రేక్షకుల్లో మంచి బజ్ క్రియేట్ చేసింది. ఈ సినిమాను దర్శకుడు మారి తెరకెక్కిస్తుండగా ఈ చిత్రాన్ని 2026 జనవరి 14న సంక్రాంతి కానుకగా ఘనంగా విడుదలయ్యేందుకు సిద్ధమవుతోంది. విభిన్నమైన కథాంశాలతో ప్రేక్షకులను అలరించే నవీన్, ఈ సినిమాతో మరోసారి బాక్సాఫీస్ వద్ద తన మ్యాజిక్ రిపీట్ చేయడానికి సిద్ధమయ్యారు.ప్రమోషన్లలో భాగంగా తాజాగా సినిమాలోని టైటిల్ సాంగ్ 'రాజు గారి పెళ్లి రో'ను విడుదల చేశారు. హైదరాబాద్‌లోని మల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల సమక్షంలో ఈ పాటను గ్రాండ్‌గా లాంచ్ చేశారు.



# 2025 జ్ఞాపకాలను షేర్ చేసిన సమంత

2025.. ముగింపుకు చేరుకుంది. మరో ఐదు రోజుల్లో కొత్త ఏడాదిలోకి అడుగుపెట్టబోతున్నాం. ఈ నేపథ్యంలో ఈ ఏడాదిలో చోటుచేసుకున్న సంఘటనలను ప్రతీ ఒక్కరూ గుర్తు చేసుకుంటున్నారు. వాటిని సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నారు. టాలీవుడ్ స్టార్ నటి సమంత సైతం ఈ ఏడాది తన జీవితంలో జరిగిన కొన్ని సంఘటనలను గుర్తు చేసుకుంటూ ఇన్‌స్టాలో ఆసక్తికర ఫొటోలను షేర్ చేశారు.2025 ముగింపు సందర్భంగా సామ్ షేర్ చేసిన ఫొటోల్లో.. తన పెళ్లి ఫొటో కూడా ఉంది.
వాటితోపాటూ సొంత నిర్మాణ సంస్థలో వచ్చిన మొదటి చిత్రం 'శుభం' ఫొటోలు, పికిల్‌బాల్ లీగ్ ఫొటోలు వంటివి ఉన్నాయి. వాటిని షేర్ చేసిన సామ్.. ఈ ఏడాది అద్భుతమైనదిగా క్యాప్షన్ ఇచ్చారు. ప్రస్తుతం ఈ ఫొటోలు వైరల్‌గా మారాయి.

# హెబ్బా పటేల్ తెలివిగా తప్పించుకుందిగా..!



నటుడు శివాజీ ముక్కుసూటిగా మాట్లాడే వ్యక్తిగా ఇండస్ట్రీలో పేరుంది. రాజకీయ అంశాలైనా, సినీ రంగానికి సంబంధించిన విషయాలైనా తన అభిప్రాయాన్ని ఎలాంటి సంకోచం లేకుండా వెల్లడించడం ఆయన శైలి. అదే తీరులో తాజాగా 'దండోరా' సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో శివాజీ చేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదానికి దారి తీశాయి. ఆ ఈవెంట్‌లో శివాజీ స్టేజ్‌పైకి ఎక్కగానే సినిమా గురించి మాట్లాడతారని అందరూ భావించారు. కానీ ఆయన సడన్‌గా హీరోయిన్ల డ్రెస్సింగ్ స్టైల్‌పై వ్యాఖ్యలు చేయడం చర్చకు దారి తీసింది. చీరలోనే అసలైన అందం ఉంటుందని, హీరోయిన్లు ఏది పడితే అది ధరించకూడదని చెప్పిన శివాజీ, ఆ క్రమంలో ఉపయోగించిన పదజాలం తీవ్ర విమర్శలకు గురైంది.ఈ వ్యాఖ్యలతో టాలీవుడ్‌లో పెద్ద దుమారం చెలరేగింది. యాంకర్ అనసూయ భరద్వాజ్, గాయని చిన్మయి వంటి పలువురు ప్రముఖులు శివాజీ వ్యాఖ్యలను తీవ్రంగా తప్పుబట్టారు. తప్పు దుస్తుల్లో లేదని, చూసే వారి దృష్టిలో ఉందని పలువురు మహిళా సంఘాల ప్రతినిధులు కూడా స్పందించారు. వివాదం తీవ్రరూపం దాల్చడంతో శివాజీ తన వ్యాఖ్యలపై స్పందిస్తూ వెనక్కి తగ్గారు. ఆవేశంలో కొన్ని పదాలు నోరు జారినట్లు అంగీకరించిన ఆయన, ఆ పదాల వల్ల బాధపడిన మహిళలకు క్షమాపణలు తెలిపారు. ఈ నేపథ్యంలో తాజాగా ఈ ఇష్యూపై హీరోయిన్ హెబ్బా పటేల్ స్పందించారు. ఓ కార్యక్రమంలో భాగంగా ఈ అంశంపై ప్రశ్నించగా, ఆమె తనకు ఇతరుల వ్యాఖ్యలపై స్పందించడం లేదా వారి వ్యక్తిగత విషయాల్లో జోక్యం చేసుకోవడం ఇష్టం లేదని చెప్పారు. ఇలాంటి విషయాల నుంచి దూరంగా ఉండడమే మంచిదని పేర్కొన్నారు. అయితే ఒక విషయం మాత్రం స్పష్టంగా చెప్పారు . ఒక మహిళకు తనకు నచ్చిన దుస్తులు వేసుకునే పూర్తి స్వేచ్ఛ ఉందని.



# ఓటీటీలోకి మలయాళ మిస్టరీ థ్రిల్లర్ 'ఎకో'..

స్ట్రీమింగ్ ఎప్పుడంటే.!మలయాళ చిత్ర పరిశ్రమ నుంచి వచ్చే థ్రిల్లర్ సినిమాలకు తెలుగు ప్రేక్షకుల్లో విపరీతమైన క్రేజ్ ఉంటుందన్న విషయం తెలిసిందే. ఇప్పటికే పలు సినిమాలు ఓటీటీ వేదికగా వచ్చి అలరించాయి. అయితే గతేడాది 'కిష్కింధ కాండం' సినిమాతో అందరినీ ఆశ్చర్యపరిచిన దర్శకుడు దిన్జిత్ అయ్యతన్ నుంచి వచ్చిన మరో అద్భుత దృశ్యకావ్యం ఎకో. అలపుజా జింఖానా సినిమాతో సూపర్ హిట్ అందుకున్న యువ నటుడు సందీప్ ప్రదీప్ చిత్రంలో ప్రధాన పాత్రలో నటించగా.. వినీత్, నరైన్ కీలక పాత్రల్లో మెరిశారు. నవంబర్ 21న థియేటర్లలో విడుదలై విమర్శకుల ప్రశంసలు అందుకున్న ఈ చిత్రం, ఇప్పుడు డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లో సందడి చేసేందుకు సిద్ధమైంది. ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ ఈ చిత్ర డిజిటల్ హక్కులను సొంతం చేసుకుంది.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No - APTEL/2010/32877.